www.ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం 26- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 311 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

అనంతబాబుకు హైకోర్టులో

## ఎదురుదెబ్బ



వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

– అమరావతి, (నినాదం)

2

జగదీప్ ధన్‌ఖడ్‌కు

## టైప్ 8 బంగళా

మాజీలకు ఇక్కడే వసతి



**న్యూఢిల్లీ,(నినాదం:** ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే టైప్-8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఇప్పుడు ధన్‌ఖడ్‌కు కూడా ఇక్కడే కేటాయించారు.

02

## అమరావతిపై దుష్ప్రచారాలు

పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి

అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ



**అమరావతి,(నినాదం):** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు... ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరుశాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి... సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికా రులు, గెజిటెడ్ అధికారులు టైప్-1,-టైప్-2,గ్రూప్ డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

2



## ముందస్తు చర్యలు చేపట్టాలి

మంత్రి అనిత ఆదేశం

**విజయవాడ, (నినాదం)::** బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడిన నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ఏపీ మంత్రి అనిత సూచించారు. వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై విపత్తు నిర్వహణ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు.



## భారత్ అత్యంత అప్రమత్తంగా ఉండాలి

సీడీఎస్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ,(నినాదం): భారత్ 365 రోజులూ, 24 గంటలూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీడీఎస్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని అభిప్రాయపడ్డారు.

02



ఓబీసీల చరిత్రను ఆర్ఎస్ఎస్

## చెరిపేసింది

రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,(నినాదం): భారత ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు.

02



థాయ్-కంబోడియా ఘర్షణ..

## భారతీయులకు ఎంబసీ హెచ్చరిక

ఆసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సరిహద్దుల్లో పలుచోట్ల పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో భారత దౌత్య కార్యాలయం శుక్రవారం ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది.

02

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే: ధర్మాసనం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.



మోడీ విదేశీ పర్యటనల ఖర్చు



# రూ.350 కోట్లు


2021 నుండి 25 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

వెల్లడించిన విదేశాంగ శాఖ



02

న్యూఢిల్లీ,(నినాదం): ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది.





## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

కఠిన చర్యలు తీసుకుంటాం: కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ,(నినాదం):** అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది .

02

అక్రమ మైనింగ్ కేసు

## శ్రీలక్ష్మికి చుక్కెదురు

రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



హైదరాబాద్,(నినాదం): ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది.

పాకిస్థాన్‌లో

## వరద బీభత్సం..

## 266 మంది మృతి

Heavy Rains in Pakistan



**పాకిస్థాన్**లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాలు, వరదల కారణంగా జూన్ చివరి వారం నుంచి ఇప్పటి వరకు 266 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఎమ్ఏ) శుక్రవారం తెలిపింది. మృతుల్లో 126 మంది చిన్నారులే కావడం గమనార్హం. గడిచిన 24 గంటల్లో కుండపోత వర్షానికి 14 మంది ప్రాణాలు కోల్పోగా.. 17 మందికి గాయాలయ్యాయని ఎన్‌డీఎమ్ఏ తాజా నివేదికలో పేర్కొంది. భారీ వర్షాలు వరదల కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. వందల కొద్దీ మూగ జీవాలు ప్రాణలు కోల్పోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పాకిస్థాన్‌లోని పంజాబ్ గవర్నర్ సర్దార్ సలీమ్ హైదర్ పర్యటించి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడటంతో హరిపుర్‌లోని ఖాన్‌పుర్‌లో అనేక ఇళ్లు దెబ్బతిన్నా యి. జూన్‌లో రుతుపవనాల తాకిడి మొదలైనప్పటి నుంచే వరదలు తీవ్రమయ్యాయని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు ఎన్‌డీఎమ్ఏ అధికారులు తెలిపారు.

## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

02

హైదరాబాద్,(నినాదం): తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు.







## మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం

అనుమతించలేం: కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

02

విజయవాడ: మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి కల్పించే సౌకర్యాలపై జైళ్ల శాఖ.. ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని.. అటెండర్ సౌకర్యం కల్పించలేమని జైళ్ల శాఖ పేర్కొంది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్‌రెడ్డిని కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. మిథున్‌రెడ్డి ప్రస్తుతం రాజమహేంద్రవరం జైలులో ఉన్నారు.

## ఏపీ ఎంపీలకు చీము, నెత్తురు లేదా?

వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

11 ఏళ్లుగా విభజన సమస్యలు పెండింగ్‌లోనే ..

హెూదా లేదు.. ప్యాకేజీ లేదు.

రూ.15వేల కోట్లు అప్పులు ఇచ్చి బీజేపీ ఉద్ధరించినట్లు గొప్పలు



కూటమి ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'పార్ల మెంట్ సమావేశాల్లో విభజన సమస్యల మీద నోరు విప్పే దమ్ము రాష్ట్రంలోని 25 మంది లోక్‌సభ ఎంపీలు, 11 మంది రాజ్యసభ ఎంపీలకు లేదు. రాష్ట్రంలో ఉన్న ఎంపీలు అందరూ బీజేపీ ఎంపీలే. 11ఏళ్లుగా విభజన సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. అందరూ ప్రధాని మోడీ మెప్పు కోసమే పని చేస్తున్నారు. ప్రత్యేక హెూదా

02

## ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

# 250 కుటుంబాల దత్తత

పి-4 లోగో ఆవిష్కరణలో చంద్రబాబు

పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి

**అమరావతి,(నినాదం):** కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబా లకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆక్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితో పాటు ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.





## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

28న జరపాలని సిఎం నిర్ణయం

హైదరాబాద్(నినాదం): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు.

## అపరిచితుడిలా రేవంత్

ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు

కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు

గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు

14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే

లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



**కామారెడ్డి,(నినాదం):** సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు..ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా..కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు..కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్‌గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్

మాయునూరు ఎయిర్‌పోర్టులో

## కదలిక

భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల



02

**హైదరాబాద్, (నినాదం):** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

## పాఠశాల కూలి ఏడురుగురు మృతి

మరో 40మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు సమాచారం

**జయపుర,(నినాదం):** రాజస్థాన్‌లోని ఝాలవర్‌లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు- తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సంబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలా వస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపో వడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.



## జగదీప్ ధన్‌ఖడ్‌కు టైప్ 8 బంగళా

అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను టైప్8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీ-స్) రూల్స్-1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు- ఉండేందుకు అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా -టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్-8 భవనం కేటాయించే అవకాశం ఉంది. ఈ భవనాన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ చేయకపోతే మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

### అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైఫ్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

## భారత్ అత్యంత అప్రమత్తంగా ఉండాలి

### సీడీఎస్ అనిల్ చౌహాన్

**న్యూఢిల్లీ,(నినాదం):** భారత్ 365 రోజులూ, 24 గంటలూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీడీఎస్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని అభిప్రాయపడ్డారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో-టెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటాయన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని గుర్తు చేశారు. సుబ్రతోపార్క్‌లో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. యుద్ధాల్లో రన్నరప్‌లు ఉండరని సీడీఎస్ గుర్తు చేశారు. అందుకే సైన్యాలు అప్రమత్తంగా ఉంటూ.. ఏ క్షణమైనా ఆపరేషన్లు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దీనికి ఆపరేషన్ సిందూర్‌నే ఆయన ఉదాహరణగా చూపారు. భారత మిలిటరీకి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ వారియర్స్, టెక్నాలజీ వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరం చాలా ఉందని చెప్పారు. మారుతున్న పరిణామాల ఆధారంగా.. భవిష్యత్తు సైనికులు ఈ మూడు నైపుణ్యాల కలబోతగా ఉంటారని పేర్కొన్నారు. సైనిక దళాల్లో జరుగుతున్న మార్పుల మూడో విప్లవం కీలక దశలో మనం ఉన్నట్లు వెల్లడించారు. దానిని తాను కన్వర్జెన్సీ యుద్ధంగా అభివర్ణిస్తానన్నారు. ఇది కైనటిక్, నాన్-కైనటిక్ మిశ్రమంగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్.. పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో రావల్పిండి, పీవోకే సహా పలు ప్రాంతాల్లోని టెర్రర్ క్యాంప్‌లను ధ్వంసం చేసింది. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు చెందిన ఆరుకుపైగా వైమానిక స్థావరాలు కూడా ధ్వంసం అయ్యాయి. కొన్ని చోట్ల రెండు నెలలు దాటినా వాటి మరమ్మతులు ఇప్పటికీ పూర్తికాలేదు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో

## ముందస్తు చర్యలు చేపట్టాలి

### మంత్రి అనిత ఆదేశం

**విజయవాడ, (నినాదం)::** బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై విపత్తు నిర్వహణ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు. వాయుగుండం రానున్న 24 గంటల్లో ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఝార?ండ్ వైపు కదులుతుంద న్నారు. ఆదివారం వరకు కోస్తాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు.. రాయలసీమ ప్రాంతంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే వీలుందని చెప్పారు. తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని తీర ప్రాంతాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తు వరకు ఎగసిపడే వీలుందని మంత్రి చెప్పారు. అత్యవసర సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101ను సంప్రదించాలని సూచించారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్‌శాఖలతో సమన్వయం చేసుకుని గండ్లు గుర్తించి చర్యలు తీసుకోవాలని మంత్రి అనిత ఆదేశించారు.

## ఏపీ ఎంపీలకు చీము, నెత్తురు లేదా?

రాష్ట్ర విభజన హామీ. మోడీ 10 ఏళ్ళు హోదా ఇస్తాం అన్నారు. చంద్రబాబు 15 ఏళ్ళు కావాలని అడిగి హోదా ఏమైనా సంజీవనినా అన్నారు. ప్రత్యేక ప్యాకేజీ రూ.70 వేల కోట్లతో వస్తుంది అన్నారు. హోదా లేదు చివరికి ప్యాకేజీ లేదు. హోదా వచ్చి ఉంటే రాష్ట్ర అభివృద్ధి ఇంకోలా ఉండేది. రాష్ట్ర ఎంపీలకు చీము నెత్తురు ఉంటే.. దమ్ము ధైర్యం ఉంటే.. హోదా మీద ఖాదో పేదో తేల్చాలి. పోలవరం జాతీయ ప్రాజెక్ట్. 11 ఏళ్లగా పోలవరాన్ని కట్టకుండా ప్రాజెక్ట్‌లో జీవం తీసేశారు. రూ.25 వేల కోట్లు మిగిలించడం కోసం పోలవరం ఎత్తు తగ్గించారు. పోలవరానికి అన్యాయం జరుగుతుంటే ఒక్క ఎంపీ కూడా నోరు విప్పడం లేదు. విభజన చట్టంలో కేంద్రమే రాజధాని నిర్మించాలి. చివరికి నిధులు బదులు అప్పులు ఇస్తున్నారు. రూ.15 వేల కోట్లు అప్పులు ఇచ్చి బీజేపీ ఉద్ధరించినట్లు గొప్పలు చెప్తుంది. రాష్ట్ర ఎంపీలు రాజధానిపై పార్లమెంట్‌లో నిలదీయాలి. కడప స్టీల్, దుగరాజపట్నం పోర్ట్ కలగానే మిగిలింది. ఇండస్ట్రియల్ కారిడార్ అమలు కాలేదు. వెనుకబడిన ప్రాంతాలకు రూ.25 వేల కోట్లు ఆర్థిక ప్యాకేజీ రావాలి. రాష్ట్ర ఎంపీలు కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడండి. సభను స్తంభింపజేయండి. విభజన హక్కుల మీద కొట్లాడండి' అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

### రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, (నినాదం):** ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరుపనుంది. ఓబులాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఉమ్మడి ఏపీలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరుఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి ఆమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

### భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల



**హైదరాబాద్, (నినాదం):** వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి

## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాతటెణ్డర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీచెన్నై,ఐఐటీహైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం... వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి... ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తి చేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...

వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యా యి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ-కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్యసింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందంచేసుకున్నాం..ఆదేశప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమి టీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందు కెళ్లాం... రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి. అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

### ఉచిత బస్సులో

## ఇన్ని కొర్రీలా

### ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు

**విజయవాడ,(నినాదం):** ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

## థాయ్-కంబోడియా ఘర్షణ.. భారతీయులకు ఎంబసీ హెచ్చరిక

ఆసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సరిహద్దుల్లో పలుచోట్ల పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో భారత దౌత్య కార్యాలయం శుక్రవారం ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. "థాయ్‌లాండ్-కంబోడియాల సరిహద్దుల్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా.. థాయ్‌లాండ్‌లో పర్యటించే భారతీయులు స్థానిక అధికారులు ఇచ్చే అప్‌డేట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలి" అని సూచించింది. అలాగే ఆ దేశ పర్యాటక శాఖ చేసిన పోస్టును జత చేసింది. అందులో ప్రస్తుతం ప్రయాణాలకు దూరంగా ఉండాల్సిన ప్రాంతాలను ప్రస్తావించింది. మే నెలలో థాయ్‌లాండ్ దాడిలో కంబోడియన్ సైనికుడు ఒకరు మృతి చెందారు. ఇక, బుధవారం సరిహద్దుల్లో థాయ్‌లాండ్ భూభాగంలో మందు పాతర పేలడం ఉద్రిక్తతలకు తెరలేపింది. గురువారం నాటి ఘర్షణలు భారీ స్థాయిలో జరిగాయి. తొలి ఘర్షణ సరిహద్దులోని థాయ్.. సురిన్ ప్రావిన్సులో ఉన్న పురాతన తా ముయెన్ థామ్ ఆలయం సమీపంలో జరిగింది. సరిహద్దుల వద్ద డ్రోన్‌ను ప్రయోగించడంతోపాటు ఆరుగురు కంబోడియా సైనికులు తమ సైనికుల వైపు దూసుకొచ్చారని, తాము హెచ్చరించినా వినలేదని థాయ్ సైన్యం వెల్లడించింది. వారు కాల్పులకు దిగారని తెలిపింది.

**భారతీయులను నియమించుకోవద్దు**

తాము కాల్పులకు దిగడానికి ముందే థాయ్‌లాండ్ డ్రోన్‌ను ప్రయోగించిందని, స్వీయ రక్షణ కోసం వెంటనే స్పందించి కాల్పులు జరపాల్సి వచ్చిందని కంబోడియా సైన్యం వెల్లడించింది. ఇరుదేశాల మధ్య జరిగిన ఘర్షణల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురికి గాయాలయ్యాయి. ఈ పరిణామాల వేళ కంబోడియాలోని తమ రాయబారిని ఉపసంహరించుకోవడంతో పాటు ఆ దేశ రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించింది. అన్ని సరిహద్దు గేట్లను మూసివేసింది. తమ పౌరులు కంబోడియా నుంచి వెనక్కి రావాలని ఆదేశించింది. అటు కంబోడియా అదే చర్యలు తీసుకుంది. తమ సిబ్బంది వెనక్కి రావాలని ఆదేశించింది.

## ఓబీసీల చరిత్రను ఆర్‌ఎస్‌ఎస్ చెరిపేసింది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,(నినాదం):** భారత ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు. దిల్లీలో జరిగిన బాగిదారి న్యాయ మహా సమ్మేళనం కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని దుయ్యబట్టారు.

"2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం నేను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోంది. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నా. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలం. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలి. దేశంలో దళితుల చరిత్రను అంబేడ్కర్ అర్థం చేసుకున్నారు. ఓబీసీల చరిత్ర ఎక్కడుంది. భాజపా , ఆర్‌ఎస్‌ఎస్ ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయి" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు.

**50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం**

"ఓబీసీలు ఉత్పాదకశక్తికి ప్రతీకలు. కానీ, వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు. అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది? కుల గణన కూడా ఎప్పుడో చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మేం తప్పకుండా కులగణన పూర్తిచేస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు.

**ప్రాంతీయ భాష ముఖ్యమే కానీ..**

ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్ స్పందించారు. "అభివృద్ధిలో విద్యే ప్రాధాన్యం. ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయి. భాజపా నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమే. దానితో పాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలి" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**అమరావతి:** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరింది. కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా.. న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

### పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,(నినాదం):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థికరణ చట్టంలోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియను ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ ప్రక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానిం చింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## మోడీ విదేశీ పర్యటనల ఖర్చు

ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11,12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్ట్ 18 నుండి 21 వరకు కాలేజీల్లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి వుంటు-ందని అన్నారు. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్ట్ 4 నుండి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16,17 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, 22 సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుండి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది.

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్‌ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate

రికవరీ సెక్షన్
రీజినల్ ఆఫీస్ హైదరాబాద్- సౌత్,
ఫోన్: 040-23208655/9440905203
ఇమెయిల్: rohyd3rec@canarabank.com

అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనములోకి తీసుకోబడినవి మరియు దిగువ తెలిపిన రుణగ్రహీతల నుండి కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లకు రావల్సిన బకాయి ఉన్న మొత్తాలు + దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంకు చార్జీలు రాబట్టుకొనేందుకు దిగువ తెలిపిన ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై విక్రయించబడును.

**వేలం తేదీ & సమయం: 29-08-2025 ఉ. 11.30 గం.ల నుండి మ. 12:30 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)**
**బయానాను 28-08-2025న సా. 5.00 గం.లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను.**

క్ర.సం. 1. సీతారాంబాగ్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు మరియు చిరునామా: శ్రీ. కె లక్ష్మీ నారాయణ తండ్రి కె పాపయ్య, ఫ్లాట్ నెం. 304, 3వ అంతస్తు, శ్రీరామ రెసిడెన్సీ, సర్వే నెం. 472/బి, బాచుపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500055. శ్రీ. బహనూర్ సురేందర్ రెడ్డి, తండ్రి కృష్ణారెడ్డి, 11-75, సంజయ్ గాంధీ నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500055.
(21-07-2025) నాటికి మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 6,35,528.65 (రూపాయలు ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) (21-07-2025 నుండి వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు. డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తాలు తగువిధముగా లెక్కించబడును. అమ్మకపు నోటీసు తేదీ: 21.07.2025 ప్రకారం.
ఆస్తి యొక్క వివరాలు మరియు పూర్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, బాచుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 472/బిలోని ఖాళీ భూమిలో డిమాలిష్డ్ ఇంటి నెం.లు 1-126, 1-127 పై "శ్రీ రామ్ ఆర్కేడ్"లోని 25 చ.గ.లు లేదా 20.09 చ.మీ.ల (625 చ.గ.లలోనిది) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1000 చ.అ.ల (కామన్ ఏరియాలతో సహా) కట్టుబడి ప్రదేశముతో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం. 304 (మూడవ అంతస్తులోనిది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్.బలవంత & సోమయ్య భూమి, దక్షిణం: 30'0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఎం.పెంటయ్య భూమి, పశ్చిమం: ఎం. రాజు మరియు ఎన్. ఆదినారాయణ భూమి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: లిఫ్ట్, మెట్లు & కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. CERSAI ID:400037098215.
రిజర్వ్ ధర: రూ. 31,60,000/- బయానా: రూ. 3,16,000/-

క్ర.సం. 2. సీతారాంబాగ్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు మరియు చిరునామా: మహమ్మద్ షకీల్ తండ్రి మహమ్మద్ పాషు, ఇం.నెం. 13-1-317, అల్లాహబండ, మంగల్‌హాట్, హైదరాబాద్- 500006. 2. సల్మా బేగం భర్త మహమ్మద్ షకీల్, ఇం.నెం. 13-1-317, అల్లాహబండ, మంగల్‌హాట్, హైదరాబాద్- 500006.
(21.07.2025) నాటికి మొత్తం ఒప్పంద బకాయిలు: i) OD/OCC-రూ.4,95,305.49 & 2) తనఖా-రూ.7,10,405.96 మొత్తం రూ. 12,05,711.45 (రూపాయలు పన్నెండు లక్షల ఐదు వేల ఏడు వందల పదకొండు మరియు పైసలు నలభై ఐదు మాత్రమే) (21-07-2025 నాటికి ఒప్పంద బకాయిలు) మరియు బ్యాంక్ ఛార్జీలు. అమ్మకపు నోటీసు తేదీ: 21.07.2025 ప్రకారం.
ఆస్తి యొక్క వివరాలు మరియు పూర్తి వివరణ.: హైదరాబాద్, మంగళ్‌హాట్, అల్లాహబండ, రజ్‌దాఖాన్‌పేట్ వద్ద ఉన్న 67 చ.గ.లు లేదా 56.01 చ.మీ.ల విస్తీర్ణము గల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగిన మున్సిపల్ నెం. 13-1-317 గల ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: లేన్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఇం.నెం. 13-1-318/ఎ, పడమర: ఇంటి నెం. 13-1/317 (నూతన నెం. 13-1-317/ఎ)లోని పోర్షన్. CERSAI ID: 400053604916
రిజర్వ్ ధర: రూ.21,70,000/- బయానా: రూ.2,17,000/-

*బ్యాంక్‌కు తెలిసినంతవరకు ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. *ఆస్తి బ్యాంకు యొక్క లాంఛనప్రాయ స్వాధీనంలో ఉంది. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రెఫర్ చేయగలరు లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ సమయాల్లో బ్రాంచ్ హెడ్ మంజు ఇస్లావత్ సీతారాంబాగ్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నం.9441022649 పై సంప్రదించవచ్చును మరియు ఇ-మెయిల్: cb13011@canarabank.com లేదా rohyd3rec@canarabank.com.

క్ర.సం.3. శేరిలింగంపల్లి చందానగర్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా: మెస్సర్స్ డిపిఆర్ ఎనర్జీ, ప్రొప్రైటర్: దగ్గు ప్రశాంత్ రావు తండ్రి శంకరరావు, ఇం.నెం. 6-3-1185/107, బి ఎస్ మక్తా, బేగంపేట్, హైదరాబాద్- 500016. శ్రీ ఆరెల్లి రాఘవేంద్ర విష్ణు వర్ధన్ తండ్రి జగన్ మోహన్, ఇం.నెం. 26, బిఎన్ రెడ్డి కాలనీ, రోడ్ నెం.14, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. మెస్సర్స్ డిపిఆర్ ఎనర్జీ ప్రొప్రైటర్: దగ్గు ప్రశాంత్ రావు, ప్లాట్ నెం: 47 షెడ్ నెం.5 సిఐఇ, గాంధీ నగర్, బాలానగర్ హైదరాబాద్-500037.
(21.07.2025) నాటికి మొత్తం బకాయిలు: రూ.3,49,80,357.36 (రూపాయలు మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల ఎనభై వేల మూడ వందల యాభై ఏడు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + 21.07.2025 నుండి వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు. డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తాలు తగువిధముగా లెక్కించబడతాయి. అమ్మకపు నోటీసు తేదీ: 21-07-2025 ప్రకారం.
ఆస్తి యొక్క వివరాలు మరియు పూర్తి వివరణ.: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం మరియు రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, జిహెచ్ఎంసి పరిధిలోని కూకట్‌పల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.872లో భాగముగా ఏర్పడిన 752.4 చ.మీ.లకు సమానమైన 900 చ.గ.ల విస్తీర్ణము గల ప్రహరీ గోడతో ఖాళీ భూమి యావదాస్తి. ఆస్తి యొక్క సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, CERSAI ID: 400037842935.
రిజర్వ్ ధర: రూ. 1,99,00,000/- బయానా: రూ. 19,90,000/-

*బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రెఫర్ చేయగలరు లేదా ఏదైనా పని దినంలో కార్యాలయ సమయాల్లో బి అనూష, చందానగర్ బ్రాంచ్, కెనరా బ్యాంక్‌ను ఫోన్ నెం. 9440905492 పై సంప్రదించవచ్చును.

ఇతర నిబంధనలు మరియు షరతులు: ఎ) ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే" "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", మరియు "అక్కడ ఏమున్నదో అదే" షరతులో ఏదైనా తాకట్టు రుణ భారాలు ఉంటే వాటితో కలుపుకొని విక్రయించబడుతుంది, (బ్యాంకుకు తెలిసినంతవరకు భారాలు లేవు. తాకట్టు రుణభారాల వివరాల కొరకు దిగువ (ఇ)లో సూచించబడిన బయానా (ఇఎండి)ను డిపాజిట్ చేయడానికి ముందు దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. బి) వేలం/బిడ్డింగ్ https://baanknet.com/ వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే నిర్వహించబడును. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కొరకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించబడుతున్నారు. సి) అధీకృత అధికారి వద్ద ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 25-08-2025న ఉ.11.00 గంటల నుండి మ. 3.00 గంటల మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును. డి) కాగోరు బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% బయానా మొత్తాన్ని నేరుగా మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో జమ చేయవలెను లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా బయానాను డిపాజిట్ చయవలెను.

వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్.
వేలం సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు: మెస్సర్స్ PSB అలయన్స్ (Ebkray) మొబైల్ నెం-8291220220,
ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com, వెబ్‌సైట్- https://baanknet.com/.

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్-బి, ,1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టి.ఎన్.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడ్డమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 606107510298411<br>1. అద్దంకి నర్సయ్య తండ్రి బాలయ్య అద్దంకి<br>2. అద్దంకి అరుణ భర్త బాలయ్య అద్దంకి<br>3. సాయి గణేష్ డిజిటల్స్ మరియు మగ్ ప్రింటింగ్ గిఫ్ట్ ఆర్టికల్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ అద్దంకి నర్సయ్య | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్ గ్రామం, స్వరూప్‌నగర్ వద్ద గల 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.58 & 59లో ప్లాట్ నెం.73/ భాగముపై నెం.2-4-123/1/16/ఎ/2 గల గృహము యావదాస్తి, ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.73భాగము, దక్షిణం : ప్లాట్ నెం.74, తూర్పు : 25' వెడల్పు రోడ్, పడమర : జగపతి రావు యొక్క ప్లాట్. | 13.05.2025<br>10.05.2025 నాటికి రూ.17,47,033.60 (రూపాయలు పదిహేడు లక్షల నలభై ఏడు వేల ముప్పై మూడు మరియు పైసలు అరవై మాత్రమే). | 23.07.2025 |
| 2 | LAN :- 616238011292495 & 616238311292908<br>1. పిప్పల్ల చాయమూర్తి తండ్రి పిప్పల్ల అచ్యుత రావు<br>2. పిప్పల్ల పద్మావతి భర్త పిప్పల చాయమూర్తి | రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ వద్ద గల సర్వే నెం.554, 555, 559, 560, 561, 570 మరియు 571లో ప్లాట్ నెం.101, 102పై శ్రీ కమలప్రియా ప్యారడైజ్‌గా పిలువబడే అపార్ట్‌మెంట్స్‌లో 483.33 చ.గ.లలో 26.85 చ.గ.లు లేదా 22.44 చ.మీ.ల విస్తీర్ణం గల 1/18వ అంతస్తు, భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాతో కలిపి 1070 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగియుండి 1వ అంతస్తులో మున్సిపల్ నెం.25-40/42/5/ఎఫ్/113, ఫ్లాట్ నెం.113 యొక్క స్వాధీనతా మరియు యజమానికి చెందిన ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : 5'-0" వెడల్పు గల కారిడార్ మరియు స్టెయిర్‌కేస్. | 13.05.2025<br>10.05.2025 నాటికి రూ.26,08,562.42 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనిమిది వేల ఐదు వందల అరవై రెండు మరియు పైసలు నలభై రెండు మాత్రమే). | 24.07.2025 |

ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, తెలంగాణ
తేది : 23.07.2025/24.07.2025
సం/-
అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | గనిపాక వంశీ, గనిపాక పద్మ హన్మకొండ రమేష్/ NLAP0072005479/ వరంగల్ | తెలంగాణ, పిన్-506006, వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మొగిలిచెర్ల గ్రామం వద్ద గల జిడబ్ల్యుఎంసి ఇ.నెం. 48-2-61 (జి.పి. ఇ.నెం. 2-40) గల 473.43 చ.గ.లు లేదా 408.57 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీస్థలంతో ఆర్‌సిసి నివాస గృహము యావత్తు. సరిహద్దులు: తూర్పు: గనిపాక కొమురయ్య ఇల్లు, పడమర: మేకల కొమురయ్య ఇల్లు, దక్షిణం: 12' వెడల్పు రోడ్డు, ఉత్తరం: గొల్లపల్లి సాంబయ్య ఇల్లు. | 23-04-2025 & Rs.810557/- | 23-07-2025 |
| 2 | గోపాలపురం కళావతి, గోపాలపురం వెంకటేష్, గోపాలపురం కోటేశ్వర్/ NLAP0111014026/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-502276, పిఓ. కోడూరు కుర్దు, సిద్ధిపేట జిల్లా, చిన్న కోడూరు తాలూకా, చిన్న కోడూరు మండలం, చిన్న కోడూరు గ్రామం వద్ద గల ఇ.నెం. 5 17/1, 342 చ.అ.ల ఏసిసి బిల్డింగ్ ఏరియా, 70 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: చంద్రయ్య ఇల్లు, పడమర: రోడ్డు, దక్షిణం: దత్తాత్రేయ ఇల్లు, ఉత్తరం: నాగభూషణం ఖాళీ స్థలం. | 28-04-2025 & Rs.201604/- | 23-07-2025 |

తేది: 26.07.2025/ ప్రదేశము: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వేములకొండ బ్రాంచ్-05901
వేములకొండ, వెలిగొండ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ-508112.

స్వాధీనతా ప్రకటన
(రూల్-8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, (రెండవ) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (చట్టం 2002 యొక్క 54)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేములకొండ బ్రాంచ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 16.04.2025 ప్రకారము రుణగ్రహీత శ్రీమతి సిరిగిరి నర్సమ్మ భర్త జాలయ్య వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 9,33,404.80 (రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల నాలుగు మరియు పైసలు ఎనభై మాత్రమే)లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు 19 జులై, 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేములకొండ బ్రాంచ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము రూ. 9,33,404.80 (రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల నాలుగు మరియు పైసలు ఎనభై మాత్రమే) మరియు దానిపై వడ్డీ + ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

సెక్యూరిటీ ఆస్తుల వివరణ:
ఆస్తుల వివరణ: తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, వెలిగొండ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 24/ఎలో 274.5 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస భవనము ఇంటి నెం. 1-146/16ఎ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మోతె రమేష్ యొక్క ప్లాటు, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: మల్ల నర్సింహా యొక్క ప్లాటు, దక్షిణం: ఆర్ బీరప్ప యొక్క భూమి.

తేది: 19.07.2025
ప్రదేశం: వేములకొండ
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
వేములకొండ బ్రాంచ్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సిండికేట్ Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్ : 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, నెం. 10-3-163 &: 10-3-163/ఎ, ప్లాట్ నెం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500026.
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com,
సంప్రదించు నెం. 040-27725283

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

మా పేరున మీచే అమలు చేయబడిన సబంధిత డాక్యుమెంట్ల ద్వారా దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించిన ఆస్తుల తనఖా ద్వారా రుణం/ రుణ సదుపాయాలకు తగువిధంగా హామీ కల్పించబడినది. మీరు పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం మీ రుణ బాధ్యతలను చెల్లించడంలో విఫలమైనందున బ్యాంకు వారు రుణాన్ని నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినారు అందువలన మీ మొత్తం రుణ బాధ్యతలను చెల్లించుటకు మిమ్ములను కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు మేము ఈ నోటీసు జారీ చేయుచున్నాము.

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు: మరణించిన రుణగ్రహీత-లేట్ శ్రీ కె వెంకట శివనాగ పవన్ కుమార్ తండ్రి కెవిఎస్ఆర్ ఆంజనేయులు యొక్క చట్టబద్ధ వారసులు 1. కలపటపు సుభద్ర (మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసురాలు) భర్త లేట్ శ్రీ కె శ్రీ వెంకట శివనాగ కుమార్, ఇంటి నెం.16-11-749, మొసరంబాగ్ ఎస్‌బిఐ లేన్ వెనుక, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500036. 2. కలపటపు నాగ సాయి శ్రీవాసిని (మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసురాలు) తండ్రి లేట్ శ్రీ కె శ్రీ వెంకట శివనాగ కుమార్, ఇంటి నెం.16-11-749, మొసరంబాగ్ ఎస్‌బిఐ లేన్ వెనుక, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500036.

రావలసిన బకాయి మొత్తం: రూ.2,25,15,066.79 (రూపాయలు రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల పదిహేను వేల అరవై ఆరు మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే) తదుపరి వడ్డీ మరియు అనుషంగిక వ్యయాలు మరియు ఖర్చులతో సహా ఎన్‌పిఎ తేదీ: 23.01.2020, డిమాండ్ నోటీసు తేదీ: 01.07.2025.

సెక్యూరిటీ ఆస్తులు స్థిరాస్తుల వివరాలు : తెలంగాణ 500034, హైదరాబాద్, బంజారాహిల్స్, సయ్యద్ నగర్, రోడ్డు నెం.12 వద్దగల సర్వే నెం.129/77, టి.ఎస్.నెం.26, బ్లాక్-5, వార్డు నెం.10లో ది వలెన్సియా లోని టవర్ నెం.ఎ1, (బ్లాక్-ఎ)పై మొదటి అంతస్తుపై ఫ్లాట్ నెం.1, ఇంటి నెం.10-5-385/51, 10-5-385/84, 10-5-385/A/12,10-5-385/1/15, 10-5-385/60/4/B, గల గృహము యావదాస్తి. నివాస ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.
టైటిల్ హోల్డర్‌పేరు: లేట్ శ్రీ కె వెంకట శివనాగ పవన్‌కుమార్ తండ్రి కెవిఎస్ఆర్ ఆంజనేయులు

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలతో మీ నుండి రావలసిన పైన తెలియజేయబడిన మొత్తములు తిరిగి చెల్లించుటలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 (4) అన్ని లేదా ఏదేని హక్కులు మేము వినియోగించుంటాము. తదుపరి మా ముందస్తు సమ్మతి లేకుండా ఏవిధంగానైనా షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారు. సదరు చట్టం మరియు/ లేదా ఏదేని అమలులో ఉన్న ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర వ్యక్తులకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది. సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభ్యమయ్యే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డు పోస్ట్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా మీకు ఇప్పటికే డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 01.07.2025 సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: ఇం.నెం. 7-7-5/5, తహసీల్ చౌరస్తా, జగిత్యాల.

రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన

గమనిక: చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 31.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 31.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, జగిత్యాల వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను 25 జూలై, 2025న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) బొద్దుల పవన్ తండ్రి లక్ష్మణ్, వయస్సు: 31 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (మెస్సర్స్ లియోబాక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్), ఇం.నెం. 9-7-135/2/ఎ/1, ప్రగతి నగర్, కరీంనగర్, సెల్: 9133005164, పిన్‌కోడ్: 505001. 2) అరవేణి అనూష భర్త బొద్దుల పవన్, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇం.నెం. 9-7-135/2/ఎ/1, ప్రగతి నగర్, కరీంనగర్, పిన్‌కోడ్: 505001. 2వ చిరునామా: ఇం.నెం. 1-14, శ్రీనివాస్ నగర్, మనకొండూర్, కరీంనగర్, సెల్: 8367423190, పిన్‌కోడ్: 505469 మరియు ఇంకా ఇక్కడ కూడా అరవేణి అనూష భర్త బొద్దుల పవన్, వయస్సు: 30 సంవత్సరాలు, రిజిస్ట్రేషన్ జిల్లా కీరంనగర్ & సబ్ జిల్లా జగిత్యాల, జగిత్యాల జిల్లా & టౌన్ వద్ద సర్వే నెం. 222లో 215.97 చ॥గ॥లు లేదా 180.58 చ॥మీ॥ల విస్తీర్ణములోని అతని ఇంటి నెం. 8-1-261/5/15/ఎ/1కి సంబంధించిన ఖాళీ భూమి యావదాస్తి. 3) అరవేణి రామాంజయ్య తండ్రి అరవేణి నర్సయ్య, వయస్సు: 56 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 1-14, శ్రీనివాస్ నగర్, మనకొండూర్, కరీంనగర్, సెల్: 9652343190, పిన్ కోడ్: 505469. | రూ. 34,24,641/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల నలభై ఒక్కటి మాత్రమే) |

JAGTITF2212310007 - స్థిరాస్తి యొక్క వివరణ: స్థిరాస్తి యొక్క షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ & సబ్ జిల్లా జగిత్యాల, జగిత్యాల జిల్లా & టౌన్ వద్ద సర్వే నెం. 222 లో 215.97 చ॥గ॥లు లేదా 180.58 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 8-1-261/28/5/15/ఎ1కి సంబంధించిన ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అలువాల మధు యొక్క భూమి, పడమర: అరవేణి అజయ్ కుమార్ యొక్క టిన్ షెడ్, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కె. గంగారాం & ఇతరుల యొక్క భూమి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: జగిత్యాల సం/- అధీకృత అధికారి
తేది: 25.07.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | బొల్లం ప్రవీణ్, బొల్లం నవీన్‌రాజ్, రాచమల్ల రాజు /MO90LALONS00000501 1038/ విజయవాడ | ఆంధ్రప్రదేశ్, పిన్-506006, వరంగల్, దేశాయిపేట్ పిఓ. (వరంగల్), వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, పడిపల్లి గ్రామం వద్ద గల 757.00 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 290.00 చ.గ.లు లేదా 242.46 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్లాట్‌తో పాటు ఇ.నెం. 1-74/1 (పాత) 47-1-74/1 (పాత) 47-1-110 (కొత్త) గల ఆర్‌సిసి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు గల నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బొల్లం రాజయ్య యొక్క ఇ.నెం. 47-1-71 మరియు బొల్లం కొమురయ్య యొక్క ఇ.నెం. 47-1-72, పడమర: బొల్లం చేరాలు యొక్క ఇ.నెం. 47-1-71, దక్షిణం: 15'.0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: పల్లం వీరాస్వామి యొక్క ఇ.నెం. 47-1-68 మరియు బాసబోయిన కట్టయ్య యొక్క ఇ.నెం. 47-1-70. | 28-04-2025 & Rs.1933177/- | 23-07-2025 |
| 2 | ఐచ్చల అపరంజి, ఐచ్చల ప్రశాంత్/ MA90MHL ONS000005010717/ విజయవాడ | ఆంధ్రప్రదేశ్, పిన్-506002, వరంగల్, పిఓ. గ్రేయిన్ మార్కెట్, వరంగల్ జిల్లా, వరంగల్ టౌన్, ఓ సిటీ దగ్గర, కాశిబుగ్గ సొసైటీ కాలనీ ప్రక్కన, వీకర్ సెక్షన్ కాలనీ వద్ద గల 200.00 చ.అ.లు మరియు ఆర్‌సిసి 410.00 చ.అ.లు ఫ్లింత్ ఏరియా, 110.68 చ.గ.లు లేదా 92.54 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 56.00 చ.గ.లు లేదా 46.82 చ.మీ.ల విస్తీర్ణము, ఇ.నెం. 11-18-442 (గ్రౌండ్ ఫ్లోర్) గల ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎండి రహీమ్ యొక్క ఇ.నెం. 11-18-444, పడమర: సంగి శరత్‌కుమార్ యొక్క ఇ.నెం. 11-18-469/3, దక్షిణం: పద్మ యొక్క ఇ.నెం. 11-18-447, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు. | 28-04-2025 & Rs.338850/- | 23-07-2025 |

తేది: 26 జులై, 2025/ ప్రదేశము: వరంగల్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



# జర్నలిస్టులకు ఎయిమ్స్‌లో ఉచిత వైద్యం కల్పించాలి


## కిషన్ రెడ్డికి టీయూడబ్ల్యూజే వినతి



హైదరాబాద్, జూలై 25(నినాదం) : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్‌లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం డిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు హెల్త్ కార్డులు( JHS) కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదాపు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ( ఎయిమ్స్) లో ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రితో భేటీ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, ఐ జే యూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ తఅధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బా సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం





## లాలాపేట్ యూ.పీ.హెచ్.సీ కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 25(నినాదం) : నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లాలాపేట్‌లోని ప్రభుత్వ యూ.పీ.హెచ్.సీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. అక్కడి వైద్య సదుపాయాలు, హాస్పిటల్ స్టాఫ్‌ను పరిశీలించారు. వర్ష కాలంలో విస్తరిస్తున్న వైరల్ వ్యాధులు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాల నియంత్రణకు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌కు వచ్చిన రోగుల సమస్యలు తెలుసుకొని, అవసరమైతే తక్షణ వైద్యం అందించాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం ప్రథమ ప్రాధాన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తోంది. నూతనంగా ఏర్పాటు చేస్తున్న మినీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఆరోగ్య సేవల విస్తరణకు మంచి ఉదాహరణ అన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడం ద్వారా పేదలకు అధునాతన వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారని.. ప్రభుత్వ దవాఖానల్లో డిజిటల్ హెల్త్ రికార్డ్స్, మొబైల్ డయాగ్నొస్టిక్ సదుపాయాలు వంటి ఆధునికతను తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి డివిజన్‌లో Urban PHCలను బలోపేతం చేస్తూ, రోజువారీ వైద్య సేవలతో పాటు మాతృసేవలు, పిల్లల ఆరోగ్య పరీక్షలు, టీకాలు, మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. లాలాపేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ద్వారా తార్నాక, లాలాగూడ, లాలాపేట్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. "ఇలాగే ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో, సేవాభావంతో పని చేయాలంటూ హాస్పిటల్ సిబ్బందిని ప్రోత్సహించారు.

# అర్హులు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ గాజుల రామారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అమీరుద్దీన్ తండ్రి మహమ్మద్ బషీరుద్దీన్, 132 - జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానంద నగర్ కి చెందిన లక్ష్మమ్మ కేరాఫ్ నాగరాజు లు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యం చేయించుకోలేకపోతున్నారు. విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మక్సూద్ అలీ, ప్రవీణ్ ల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మహమ్మద్ అమీరుద్దీన్ కు 2,25,000/- రూపాయలు, లక్ష్మమ్మ కు 2,00,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. శుక్రవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరూ అత్యవసర సమయాలలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, కుంట వేణు, చిన్నా, నవీన్, శివ నాయక్, ప్రసాద్, బి.రాధా భాయ్, డి.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# భూమిపై హక్కులు రైతుకు తెలిసి ఉండాలి





చేవెళ్ల జులై 25(నినాదం): రైతు చట్టాలు, ప్రతి ఒక్క రైతు తెలుసుకొని ఉండాలని భూమి సునీల్ సూచించారు. శుక్రవారంచేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ చేవెళ్ల, పట్టణంలోని రైతు వేదికలలో రైతు సాగు యాత్ర లిప్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి శంకర్ లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూమి సునీల్ భూదాన్ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వు చట్టాలు భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతుకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రాష్ట్రంలో మొత్తం 174 చట్టాలు ఉన్నాయని, భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రికార్డు ఉండాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని, భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని సూచించారు. ఇప్పటికే రెవెన్యూ సొదస్సుల ద్వారా వ్యవసాయ అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి రైతుల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి, తక్షణ పరిష్కారం చేశారని అన్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్క ఆరోగ్యంగా ఉంటాడని, ఆరోగ్యంగా ఉండడానికి సేంద్రియ ఎరువుల వాడాలని అన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ప్రతి ఒక్కరూ ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనిఅన్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి దేవర వెంకటరెడ్డి ఆగిరెడ్డి ప్రతాపరెడ్డి పెంటయ్య గౌడ్ బేగరి రాములు గోపాల్ రెడ్డి టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ వీరేందర్ రెడ్డి ఎమ్మార్వో కృష్ణయ్య వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓగా స్వప్న బాధ్యతల స్వీకరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 24 (నినాదం):** నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ వోగా స్వప్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐగా ఉన్న స్వప్నకు ఎస్ హెచ్ ఓ గా పూర్తి స్థాయి లో బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఎస్ హెచ్ ఓ గా పనిచేసిన దిలీప్ కుమార్ సలాబాత్ పూర్ చెక్ పోస్టుకు బదిలీ చేయడంతో ఇంచార్జి ఎస్ హెచ్ గా సుశ్మిత వ్యవహరించారు. ఎన్ ఫోర్స్ మెంట్ సి ఐ గా ఉన్న స్వప్న కు ఎస్ హెచ్ ఓ గా ఉత్తర్వులు జారీ చేయ డంతో ఆమె స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా పనిచేస్తున్న వీలాస్ ను ఏఈఎస్ గా అదనపు బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన స్వప్న ఎక్సైజ్ సూపరిం టెండెంట్ మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## 24 డివిజన్లో పట్టాలు పంపిణీ చేసిన కార్పొరేటర్



**ఖమ్మం, జులై 25(నినాదం):** సొంత స్థలం ఉండి అర్హులైన ప్రతి పేదవాడు సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేయబోతుంది మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన పట్టాలను బోనకల్ క్రాస్ రోడ్ ఆఫీస్ నందు స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపుమురళి చేతుల మీదుగా 15 మంది లబ్ధిదారులకు అందజేసారు . ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభయ హస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద కొత్తగా ఇల్లు నిర్మించుటకు రూ.5,00,000/- ఆర్థిక సహాయం (పూర్తి సబ్సిడితో ) మంజూరు చేయడమైనది . ఈ మంజూరు ఉత్తర్వులు అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలి , ఇంటి నిర్మాణము 400 చద రపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలి, రెండు గదు లతో పాటు వంట గది, మరుగుదొడ్డి తప్ప నిసరిగా నిర్మించాలి, తదుపరి లబ్దిదా రుడు అనర్హతగా తేలినా, నిభందనలకు విరుద్ధ ముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము . ఆర్.ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడుతుంది గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , నాగాటి చంద్రశేఖర్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న ,సురపనేని సురేష్, పోలూరి నాగార్జున , మునిశెట్టి మహేష్ , సూరపనేని సురేష్ , మహిళా నాయకురాలు రేఖ భార్గవి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన తాటి



**దమ్మపేట, జులై 25(నినాదం):** అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని కోకపేటలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ విధి విధానాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్, వాడే నాగరాజు, వెలిశెట్టి శ్రీను, గాదెగోని వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## శరవేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### -త్వరలోనే నెరవేరనున్న పేదల సొంతింటి కల



**దమ్మపేట, జులై 25(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొదటి విడతలో మంజూరైన 30 ఇళ్లకు ఇప్పటికే బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 30 మంది లబ్ధిదారుల ఖాతాల్లో మొదటి విడతగా లక్ష రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పది సంవత్సరాల గత ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్క కుటుంబానికి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలు లేవని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను గుర్తించి ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు పూర్తి కావడంతో గ్రామంలో అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల త్వరలోనే నెరవేరనుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వాడపల్లి రామారావు, దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలు

## పరిష్కరించాలని టీపీసీసీ చీఫ్ ఇళ్లు ముట్టడి

**పిడిఎస్ యు, ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు అరెస్ట్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇంటిని పిడిఎస్ యు, ఏఐఎఫ్ డి ఎస్ నాయకులు ముట్టడించేందుకు యత్నించ డంతో శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. దీంతో పోలీసులకు విద్యార్థి నాయకులకు మధ్యకొంత సేపు తోపులాట జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి 4 వ టౌన్ కి తరలించారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు నాయకులు ఆర్ గౌతమ్ కుమార్ ,జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ స్కూల్స్ డేంజర్ జోన్ లో ఉన్నాయని, గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని, నర్సరీ నుండి ఇంజనీరింగ్ వరకు ఫీజులను నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న డిఇఓ, ఎం ఈ ఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్,సహాయ కార్యదర్శి ప్రిన్స్ , ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్, పిడి ఎస్ యు జిల్లా నాయకులు మనోజ్, సాయినాథ్, రాహుల్, శ్రీకాంత్, నగర నాయకులు సాయి కిరణ్, దుర్గాప్రసాద్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు మోసిన్, సాయి,మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**రూరల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం**

**డిచ్ పల్లి లో రేషన్ కార్డులను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం) :** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, నిరుపేదల కలలను నెరవేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం డిచ్పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం పథకలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తోందని అన్నారు. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, రూరల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 16,116 మంజూరు మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కెసిఆర్ మనుమడు ఏ బియ్యం తింటున్నాడో పేదలకు కూడా సన్న బియ్యం ఇస్తామని కెసిఆర్ చెప్పిన మాటలు అన్ని అబద్ధాలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు, విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తుందని ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇయ్యాలని, ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడ ఇవ్వలేదని విమర్శించారు. రూరల్ నిజామాబాద్ నియోజకవర్గంలో సుమారు 22 వేల ఇండ్లు అవసరం ఉన్నదని వాటన్నింటినీ కట్టించే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు. రెండో విడతలు ఇళ్లస్థలం లేనివారికి 75 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, కాంగ్రెస్ పార్టీదని అన్నారు, జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్,తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పీసీసీ జనరల్ సెక్రటరీ నాగేష్ రెడ్డి పి సిసి డెలికేట్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల సుభాష్ గౌడ్‌కు ఘన సన్మానం



**మల్లాపూర్, జులై 25 (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ ఇటీవల జగిత్యాలలో జరిగిన జర్నలిస్టు సంఘ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అవడం పట్ల సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, గొల్లపల్లి రామాగౌడ్ లు అభినందిస్తూ శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా సుభాష్ గౌడ్ మహేష్ ప్రజా సమస్యలను ఎన్నో వెలిగితీస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని ముందు ముందు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కొనసాగుతూ సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ లు వేరువేరుగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్, మెట్పల్లి గౌడ సంఘ మాజీ అధ్యక్షులు అలల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఏడుకొండల గౌడ్ , సుద్దాల కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలతో ఎదులాపురం మున్సిపల్ అభివృద్ధి

- కష్టపడే కార్యకర్తలకు మంచి పదవులు వస్తాయి...
- ప్రజల అభివృద్ధి కోసమే నూతన మున్సిపాలిటీ
- గుర్రాలపాడు సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు..



**ఖమ్మం, జులై 25(నినాదం):** ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోట్లాది రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పనులను నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఎదులాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకట నారాయణ అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడు, బారుగూడెం, గొల్లగూడెం తదితర వార్డుల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. నూతన మున్సిపాలిటీ రావడం ప్రజల అభివృద్ధి కోసమేనని, గతంలో గ్రామాలుగా ఉండటం వలన తక్కువ మోతాదులో నిధులు ప్రభుత్వం నుండి వచ్చాయని ఆ విధంగా వస్తున్న అరకొర నిధులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు నిర్వహించకపోవడంతో గ్రామాలు వెనుకబడి పోయాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మంత్రి పొంగులేటి ప్రత్యేక పంచాయతీలను ఒక తాటిపైకి తీసుకొని వచ్చి ఎదులాపురం మున్సిపాలిటీగా నామకరణం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారన్నారు. వెనువెంటనే రేవంత్ రెడ్డి సర్కారు మంత్రి సిఫారసు కు అనుకూలంగా నూతన మున్సిపాలిటీగా ఏదలాపురాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ దిశగానే ఎన్నడూ లేని విధంగా ఈ విలీన పంచాయతీలకు కోట్లది రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తుందన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకొని పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే విధంగా మంత్రి పొంగులేటి పాటుపడుతున్నారన్నారు. పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకు మంచి పదవులు వస్తాయన్నారు. పదవుల కోసం ఎవరి దగ్గరికి వెళ్ళనవసరం లేదని పనిచేసే కార్యకర్తల ఇంటికే పదవులు వస్తాయని విషయాన్ని కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ లో ఉన్న 33 డివిజన్లో అధ్యక్ష, కార్యదర్శులను పార్టీ నియమించాలనీ ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీని కోసమే మంత్రి పొంగులేటి ఆదేశాలతో విలీన పంచాయతీల్లో పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం బారుగూడెం, గొల్లగూడెం, గుర్రాలపాడు గ్రామాల్లో పార్టీ సమావేశాలను ఏర్పాటు చేసి కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్ష కార్యదర్శులను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన కార్యవరాన్ని అధ్యక్ష కార్యదర్శులు సమిష్టిగా కూర్చొని అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను గుర్తించి మిగిలిన పదవులను వారికి ఇవ్వాలని ఆయన కోరారు..

**డివిజన్ల వారీగా అధ్యక్ష కార్యదర్శులు వీరే...**

18వ డివిజన్ (బారు గూడెం) అధ్యక్షునిగా కొంపెల్లి మహేష్, కార్యదర్శిగా మారబోయిన అజయ్, 19వ డివిజన్ ( గొల్లగూడెం) అధ్యక్షునిగా మాలాది మల్లయ్య, కార్యదర్శిగా సత్తి యాకయ్య, 7వ డివిజన్ అధ్యక్షునిగా బొల్లం నాగయ్య, కార్యదర్శిగా కర్లపూడి శ్రీను, కత్తి రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (అడ్వకేట్) పొన్నగంటి యాకూబ్, హసేన్, కొన్ని సీతారాములు బొల్లం వెంకన్న, సంగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మా కడుపులు కొట్టొద్దు మా జీవితాలు నాశనం చేయొద్దు

**మణుగూరులో రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ**




**మణుగూరు జూలై 25 (నినాదం న్యూస్):** మా కడుపులు కొట్టొద్దు మా జీవితాల్ని నాశనం చేయొద్దు అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఆటో డ్రైవర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలకు కల్పించి మా జీవితాలను బుగ్గి పాలు చేశారంటూ నినాదాలు చేశారు. మణుగూరు సురక్ష బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఆటో డ్రైవర్లు ఆటో లను నిలుపుదల చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు యూనియన్ లీడర్లు మాట్లాడుతూ ఆటోలని నమ్ముకుని మాకు ఉన్న ఆస్తులను అమ్మిఫైనాన్స్ పై ఆటోలు కొనుగోలు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. సదన్నా 2023 డిసెంబర్ నా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోకి అధికారం రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో మా ఆటో వాళ్ల జీవితాలు అన్ని బుగ్గి పాలు అయిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉచితాలు వద్దని న్యాయస్థానాలు మొత్తుకుంటున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ సర్వీస్ కల్పించారనివారు ఆరోపించారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ మహిళలు ఉచిత ప్రయాణం కల్పించమని ఎప్పుడైనా డిమాండ్ చేసినట్టు దాఖలాలు ఏమైనా ఉన్నాయని వారి ఆరోపించారు. అధికార దాహంతో కాంగ్రెస్ ప్రభుత్వము ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి మమ్ములను మా జీవితాలను బుగ్గి పాలు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫైనాన్సులకి డబ్బులు కట్టలేక అనేక ఆటోలు తీసుకొని వెళ్లడం జరిగిందని వారు పేర్కొన్నారు. దీంతో బ్రతుకు భారమై బ్రతుకు బండిని లాగలేక రోడ్లపై పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మా కుటుంబాలు మా పిల్లాపాపలు పస్తులు పడుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వము ఎవరు మెప్పుకోసమో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సౌకర్యం కల్పించి మా ఆటో వాళ్ల జీవితాలను నాశనం చేస్తుందని వెంటనే ఆ నిర్ణయం ఉప సంహ రించుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేదంటే ఆత్మహత్యలకు కూడా వెనకాడ బోమనిప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు. గత ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వమే ఆటోలు కొనుగోలుకు రాయితీలు ఇచ్చి ప్రభుత్వ నిధులు వెచ్చించిందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తూ మా జీవితాలను బుగ్గిపాలు చేయడం ఎంతవరకు సమంజ మనీవారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఏడాదిన్నర కాలంగా మేము నానా అవస్థలు పడాల్సి వస్తుందని దీంతో మా బ్రతుకులు భారమైపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ అందరికి 4.5 లక్షలు ప్రమాద బీమా ని కల్పించాలని ప్రతి డ్రైవర్ కి ప్రభుత్వమే భీమాసొమ్మును చెల్లించాలని వారు పేర్కొన్నారు. అలాగే సంవత్సరానికి 12,000 నిరుద్యోగ భృతి ప్రతి ఆటో డ్రైవర్ కి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైరాలో ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు



**వైరా జులై 25 (నినాదం న్యూస్):** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ స్వీట్స్ పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో ఆటో యూనియన్ డ్రైవర్స్ కు గౌరవ ఎమ్మెల్యే చేతుల మీదగా యూనిఫామ్ (కాకి చొక్కా) పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరిస్తామని వారి సంక్షేమం కోసం ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్ని సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ వైరా పురపాలక సంఘ అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, పొదిల హరినాథ్, బొళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, మట్టూరి వెంకటేశ్వర రావు, రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, బిడికె రత్నం, పణితి శ్రీను, వల్లపు కొండలు, దర్నా రాజశేఖర్, శీలం చంద్రశేఖర్, వీరంశెట్టి సీతారాములు, గరిడేపల్లి కిషోర్, తెళ్ళూరి వీరయ్య, నర్వనేని అశోక్, చప్పిడి వెంకటేశ్వరరావు, షేక్ సైదా, షేక్ పండు, బత్తుల గీత,తేజవత్ బాలమ్మ, మేడూరి రామారావు,నాగనబోయన క్రిష్ణ, నర్వనేని గోపాలరావు,పుల్లంరాజు, పెద్దప్రోలు లక్ష్మయ్య, కన్నెగంటి హుస్సేన్, ఆది ఆనందరావు,కురాకుల ప్రసాద్ పాల్గొన్నారు.

## పట్టుదలతో చదువుపై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు

**మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది**

**పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**నేలకొండపల్లి కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జులై 25(నినాదం):** మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పిం చవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, ఆధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు తున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ద పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





**ఖమ్మం, జూలై25(నినాదం):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లీనిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. ఆసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికి నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### గోదాంలను ప్రారంభించిన

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం):** డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో రాంపూర్ ప్రాథ మిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండడానికి గోదాములను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి చైర్మన్ రమేష్ రెడ్డి, ఎన్ డి సి సి వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్, రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్,పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, డిచ్ పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, వాసు బాబు ధర్మ గౌడ్, శ్యామ్ సన్, ఎన్ డి సి సి అధికారులు, రాంపూర్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

### భూ భారతి దరఖాస్తులను

## ఆన్లైన్‌లో నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.



**ఖమ్మం, జూలై 25 (నినాదం):.** భూ భారతి క్రింద భూ సమ స్యల పరిష్కారానికి స్వీకరించి న దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాల ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయా లను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్. సుధాకర్, ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల హాజరు సమయ పాలన ముఖ్యం



**కమలాపూర్ జులై 25 (నినాదం న్యూస్)** మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సమగ్ర విద్యా సమన్వయ కర్త బి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన పాఠశాల లోని విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు వస్తువులను ఉపయోగించి సమర్థవంతంమైన బోధన,పాఠ్యాంశ పుస్తకాలు, పని పుస్తకాలు, వ్రాత పుస్తకాలు,యూనిఫామ్, ఆన్ లైన్ నమోదు, ముఖ గుర్తింపు అమలు, మద్యాన్న భోజన పథకం నిర్వహణ, బడిబాటకార్యక్రమంలో భాగంగా కొత్తగా చేర్చించు కున్న పిల్లలను ఆన్ లైన్ లో నమోదు, ఉపాధ్యాయుల దినచర్య, విద్యార్థుల దినచర్య ల పుస్తకాల నమోదు, విద్యార్థుల గుర్తింపు కార్డులు,తదితర విషయాలను తు చ తప్పకుండా ప్రతి పాఠశా లలో అమలు జరిగే విదంగా ఉపాధ్యా యులు చూసుకోవా లని తెలిపారు. ఈ సమావే శంలో మండల విద్యాధికారి కె శ్రీదర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమలాపూర్ సము దాయ ప్రదానోపాధ్యాయులు ఎం శివప్రసాద్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వాణి, మండల ఆర్ పి లు. కె దయాకర్, వి బి చారి, ఎం తేజస్వి, సి ఆర్ పి లు ఎ సుభాష్, ఓ శ్రీనివాస్, పి కరుణ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి



**మహదేవపూర్ జులై 25, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ సిబ్బందికి తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కేజీబీవీ పాఠశాలకు ప్రత్యేక అధికారిగా నియమించి పాఠశాలను తనిఖీ చేయమని ఆదేశించడంతో శుక్రవారం తనిఖీ చేసినట్లు ఆయన వివరించారు. విద్యార్థుల రక్షణ నిమిత్తం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తక్షణమే నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు నివేదించినట్లు ఆయన తెలిపారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ రఘు, పాఠశాల ఎస్ఓ స్వరూప, ఉపాధ్యాయులు రమ, పద్మ, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికులకు రక్షణ కల్పించాల్సిన
# బాధ్యత ప్రభుత్వందే



**అల్వాల్, జులై 25 (నినాదం న్యూస్)** జిహెచ్ఎంసి పారిశుద్ధ సిబ్బంది ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశల కృషి చేస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం దే అని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అల్వాల్ డివిజన్ లోని డివిజన్ క్యాంప్ కార్యాలయంలో ఎంటామాలజీ. పారిశుద్ధ సిబ్బందికి రక్షణ కీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు



**మహాదేవపూర్ జులై 25,( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని సూరారం ఎస్ ఎస్ వి ఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు సన్మానం చేశారు. మంచిర్యాల జిల్లాలోని శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమానికి విరాళాలు సేకరించిన నాగుల వర్షిత్, జాగరి రంజిత్, మీనాక్షి లను బంగారు వెండి పథకాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం పెంపొందించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూమ్ నీడ్స్‌ను ప్రారంభించిన
## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (నినాదం)**
వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సధుర్ల ఆనంద్ కుమార్ ఏర్పాటు చేసిన యస్. యస్.ఆర్ హెూమ్ నీడ్స్ షాపును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.నూతన షో రూం ఏర్పాటు చేసిన ఆనంద్ కుమార్ ను నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఎదిగి పదిమందికి పని కల్పించాలని సూచించారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు

## దొరికిన మొబైల్ ను అప్పగించిన విద్యార్థి
### -విద్యార్థి జశ్వంత్ ను అభినందించిన సిఐ



**చేవెళ్ల జులై 25( నినాదం):-**
చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో ఓ ప్రయాణికుడు లక్ష రూపాయల విలువగల ఐఫోన్ మొబైల్ ను పోగొట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో శ్రీ సాయి చైతన్య హై స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న,పామేన గ్రామనికి చెందిన జస్వంత్ అనే విద్యార్థికి దొరికింది. మొబైల్ ఫోన్ ను సమీపంలో ఉన్న పోలీస్ స్టషన్ లో అప్పగించాడు. విద్యార్థి జస్వంత్ నిజాయితీని మెచ్చుకొని,సీఐ భూపాల్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన కార్యవర్గం ఏర్పాటు



**జిన్నారం జూలై 25 (నినాదం):**
పటాన్ చెరు జిహెచ్ఎంసి పరిధిలోని ఆల్విన్ కాలనీ లో నూతనంగా ఏర్పడినటువంటి కాలనీ కార్యవర్గాన్ని శుక్రవారం సాయంత్రం ఆల్విన్ కాలనీలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేయించి, కార్యవర్గానికి దేవుడు అన్ని విధాలుగా బలం చేకూర్చాలని దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించిన మాదిరి పృథ్వీరాజ్ అలాగే అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ లక్ష్మారెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు హైమావతి, అనిత, సుందరి, సులోచన, పెంటయ్య, శంకరయ్య, నాగభూషణం లకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రావణ శుక్రవారం
## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, జులై25 నినాదం న్యూస్):**
అల్వాల్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభిషేకం, గాజులతో అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, కుంకుమ పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన
## మార్కెట్ చైర్మన్

**నర్సంపేట, జులై 25(నినాదం):**
నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన నెక్కొండ మాజీ ఎంపీపీ, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ తల్లి గురువారం మృతి చెందింది. విషయం తెలిసిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ శుక్రవారం పార్థీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.


केनरा बैंक కెనరా బ్యాంక్
भारत सरकार का उपक्रम
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

రీజినల్ ఆఫీస్,
ఆపరేషన్స్ సెక్షన్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్

## లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియుజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన దాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.


| క్ర.సం. | బ్రాంచ్‌పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | బాలానగర్ 0625 7382932154 | 30696020000320 (76) SERIES 13001 | 34220/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | ఎ. నరేష్ వర్మ 1 అంతస్తు, ఫ్లాట్ నెం.148 గేట్ నెం 3 ఉషా ముళ్లపూడి రోడ్, వివేకానంద నగర్ కూకట్‌పల్లి హైదరాబాద్ తెలంగాణ పిన్ 500072 |
| 2 | బాలానగర్ 0625 7382932154 | 123006695438 (142) SERIES 625 | 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | డి. హరిశంకర్ గౌడ్ తండ్రి డి. కిష్టా గౌడ్ 4-52 ఫతేనగర్ హైదరాబాద్ తెలంగాణ పిన్ 500018 |
| 3 | బాలానగర్ 0625 7382932154 | 123006694524 (57) SERIES 625_1 | 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | డి.సురేంద్ర తండ్రి రామకోటేశ్వర రావు, 10-119/1 వినాయకనగర్, బాలానగర్ హైదరాబాద్ తెలంగాణ పిన్ 500037 |
| 4 | బాలానగర్ 0625 7382932154 | 123006678315 (53) SERIES 625_1 | 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | నిర్మలా దేవి కేరాఫ్ శ్రీ ఓ.పి. అసిస్టెంట్, 8-3-167/ఎ/33 వికాస్‌పురి ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్ తెలంగాణ పిన్ 500038 |
| 5 | బహదూర్‌పుర 13041 9492418662 | 30416010000059 (73) | 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | ఫైజా అలీ, ఇ.నెం. 19-4-438/44/ఎ/1 బి.ఎన్.కె. కాలనీ, ఈద్గా మీర్ ఆలం హిమాయత్‌నగర్ హైదరాబాద్, 500004 |
| 6 | బాలాజీనగర్ 13431 9176028552 | 123008182848 | 59885/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | సుధాకర్ బాబు సి., ఫ్లాట్ నెం-289, డిఫెన్స్ కాలనీ, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094 |
| 7 | బాలాజీనగర్ 13431 9176028552 | 123008187021 | 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | కె. రాకేష్ కుమార్, 24-56 అరుంధతి నగర్ కాలనీ, సిఆర్‌పిఎఫ్ మల్లగూడ దగ్గర, శామీర్‌పేట్ సికింద్రాబాద్-500087 |
| 8 | ఐఎస్ సదన్ (13061) ఫోన్ నెం. 9440905048 | 30616010000860 (4) | 19149/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | పీసరి శ్రీధర్ రెడ్డి, 16-1-506/ఎ/1, సైదాబాద్, హైదరాబాద్ -500059 |
| 9 | జెఎస్ఎన్ కాలనీ (13045) ఫోన్ నెం. 9440905033 | 123006923247 (96) | 33886/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | మేకపోతుల తులసీదేవి భర్త ఎం. వెంకటసురేష్ బాబు బి4-343, కోనేటిమిట్ట బుచ్చిరెడ్డిపాలెం-524305 |
| 10 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123003544453 | 9306.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | శాంత నాయక్, మాజీ-స్టాఫ్, కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్) మణిపాల్ 500009 |
| 11 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123007266579 | 16,961.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | పి సరళా రావు, ఫ్లాట్ నెం 9 సాయినిధి కృష్ణ భవన్ కృష్ణపురి కాలనీ వెస్ట్ మారేడ్‌పల్లి 500009 |
| 12 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123008182850 | 17110.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | మార్గాండన్ రాధా కృష్ణ పి బి నెం 63 పిసి 117 వాడి కబీర్ సుల్తానేట్ ఆఫ్ ఒమన్ |
| 13 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123000171276 | 12,390.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | కె జ్ఞానేశ్వర్ రావు, ఫ్లాట్ 1,2,3 సర్వే నెం 27 రాఘవేంద్ర రెసిడెన్సీ పికెట్-500026 |
| 14 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123000371625 | 11,800.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | ఆర్ అప్పారావు ఫ్లాట్ నెం. 37/2, అరుణ ఎన్‌క్లేవ్ తిరుమలగిరి, సికింద్రాబాద్ 500015. |
| 15 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123002138139 | 43,365.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | ఎల్ ఎస్ గీత 11 లలిత నగర్ వెస్ట్ మారేడ్‌పల్లి సికింద్రాబాద్ 500009 |
| 16 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123003545710 | 11,097.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | బి. ప్రభాకర్, ఎస్ఆర్ నెం 322-323ఐఆర్ఎస్ సీతారాం నగర్ సఫిల్‌గూడ 500056 |
| 17 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123007262196 | 12,052.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | రీనా గ్రూవర్, లలితా విల్లా 25/26 ఇషాక్ కాలనీ పికెట్ సికింద్రాబాద్ 500009 |
| 18 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123007323080 | 12,378.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | పి పద్మ, ఫ్లాట్ నెం 12 లలిత నగర్ కాలనీ, దబ్ల్యూ ఎం పల్లి - 500026 |
| 19 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123002138829 | 7,617.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | అదితి భూపాల్ ప్రదీపక్, 8 2 350 3 బి 1 ఫ్లాట్ నెం 84 రోడ్ నెం 3 మీనా బజార్ వెనుక బంజారా హిల్స్ 500034 |
| 20 | కెనరా బ్యాంక్, పికెట్ (13032) 9440905026 | 123007274330 | 7,745.00 గత 7 సం॥ నుండి నిర్వహణలో లేదు | బి ఎన్ ధన్‌రాజ్, ఇ.నెం. 97 పికెట్ సికింద్రాబాద్ 500026 |
| 21 | దిల్‌సుఖ్‌నగర్ 1179 7382932171 | 123000770445 (703) | రూ. 16363/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | మేరీ క్రిస్టినా, ఇ.నెం. 2-4-907, ఫ్లాట్ సం 501, ఇ.నెం. 2-4-907, ఫ్లాట్ నెం 501, 5వ అంతస్తు రిండా రెసిడెన్సీ, హైదరాబాద్ 500035 |
| 22 | దిల్‌సుఖ్‌నగర్ 1179 7382932171 | 123000738290 (128) | రూ. 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | బి. విజయంతి, 16-11/19/6/6, సలీమ్ నగర్, హైదరాబాద్ 500060 |
| 23 | దిల్‌సుఖ్‌నగర్ 1179 7382932171 | 123000707686 (316) | రూ. 16946/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | ఎల్ వర లక్ష్మి దేవి, 8-34, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ 500060 |
| 24 | హైదరాబాద్ నిజాంషాహి రోడ్ (13000) మొబైల్: 9440905000 | 30006010000022 (1) | రూ. 14851/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | శ్రీమతి ఎం.ఎస్. విజయ లక్ష్మి, క్వార్టర్ ఇ-1 పి-టి కాలనీ చిక్కడపల్లి, హైదరాబాద్-500001. |
| 25 | హైదరాబాద్ నిజాంషాహి రోడ్ (13000) మొబైల్: 9440905000 | 30006010000524 (101) | రూ. 17070/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | సయ్యద్ అబ్దుల్ ఖాదర్ మరియు ఫాతిమా, ఫ్లాట్ నెం 108 ఫేజ్-3, ఇ.నెం. 8-2-293/కే/108 కమలాపురి కాలనీ బంజారాహిల్స్ 500073. |
| 26 | హైదరాబాద్ నిజాంషాహి రోడ్ (13000) మొబైల్: 9440905000 | 30006010000712 (86) | రూ. 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | శ్రీమతి ఎం.ఎస్. విజయ లక్ష్మి, క్వార్టర్ ఇ-1 పిటి కాలనీ చిక్కడపల్లి, హైదరాబాద్-500001. |
| 27 | ప్రగతినగర్ 4173/9892943399 | 123008141453 | రూ. 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | చుక్కా వెంకటేశ్వర్లు తండ్రి కొండయ్య బ్లాక్ 864 వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ఆర్ జికె ప్రగతి నగర్ 8096828256, పిన్-500090 |
| 28 | ప్రగతినగర్ 4173/9892943399 | 123000100140 | రూ. 59885/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | ధన లక్ష్మి గుబ్బల, ఇ.నెం. 1076 ప్రగతి నగర్ నిజాంపేట్. 9989184825 పిన్-500090. |
| 29 | ప్రగతినగర్ 4173/9892943399 | 123000112970 | రూ. 53691/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | పద్మావతి పెన్మటస భర్త పి. కనకదుర్గా ప్రసాద్ రావు పిఎల్ 1ఎ 1 సాయి సేవా నిలయం ప్రగతి నగర్ 9951899706, పిన్-500090 |
| 30 | శాలిబండ (13031) 7780499434 | 30316010000355 | రూ. 16760/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | గౌసియా బేగం, షా అలీ బండా, చార్మినార్ పిన్-500065, మొబైల్ నెం-9052842834. |
| 31 | శాలిబండ (13031) 7780499434 | 30316020000438 | రూ. 34220/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | కరీమున్నీసా బేగం తండ్రి మీర్ ముస్తఫా అలీ అబిద్, 23-5-91, అలియాబాద్ లోపల హైదరాబాద్-500065. |
| 32 | శాలిబండ (13031) 7780499434 | 30316010000129 | రూ. 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | మహ్మద్ ఉస్మాన్ అహ్మద్, 23-5-388, సయ్యద్ అలీ చబుత్రా, చార్మినార్, హైదరాబాద్-500065. |
| 33 | శాలిబండ (13031) 7780499434 | 30316010000190 | రూ. 15235/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | పర్వీన్ ఫాతిమా భర్త సయ్యద్ ముక్రం అలీ, 22-4-672/ఎ/2 యాకుత్‌పురా దర్వాజ్, చార్మినార్ 500065. |
| 34 | ఎం జె రోడ్ (13024) మొబైల్ నెం. 9650879620 | 30246010000492 | రూ. 17110/- 3 సం॥రాలకు పైగా బకాయిలు | జావద్ అహ్మద్ కేరాఫ్ సన్ షైన్ ఆప్టికల్, పిజి రోడ్, నాంపల్లి, హైదరాబాద్. |
| 35 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000641103 | రూ. 8,260.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | అర్పన అగర్వాల్ ఇ.నెం. 8 2 293 82 ఎ 503 రోడ్ నెం 31 జూబ్లీ హిల్స్ 500033 |
| 36 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123001041417 | రూ. 1,731.57 3 సం॥రాలకు పైగా బకాయిలు | షాహనా ఐక్రమ్ తండ్రి సయ్యద్ ఐక్రముద్దీన్ ఇ.నెం. 10-1-866/2 ఎ.సి గార్డ్స్ మాసబ్‌ట్యాంక్ 500004 |
| 37 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000625860 | రూ. 2,360.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | షేక్ హుస్సేన్ పిబి నెం 15206 దోహఖతర్ |
| 38 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123001055101 | రూ. 4,720.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | మహ్మద్ అన్వర్ అహ్మద్ 11-3-100 సి క్లాస్ 21 మల్లేపల్లి హైదరాబాద్ 500001 |
| 39 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123001031792 | రూ. 4,720.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | మహ్మద్ మహమూద్ తండ్రి మహ్మద్ మోహియుద్దీన్ ఇ.నెం. 10-2-165, ఎ బి లైన్స్ ఐటిఐ విజయనగర్ కాలనీ 500057 |
| 40 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000614099 | రూ. 4,720.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | వి. సీతారామమ్మ భర్త వి. శ్రీరామచంద్ర మూర్తి 16 2 738 4 5 124 అస్మాన్‌గఢ్ ఎస్‌బిహెచ్ కాలనీ న్యూ మలక్‌పేట్ అంబర్‌పేట్ 500036 |
| 41 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123001047515 | రూ. 7,541.28 3 సం॥రాలకు పైగా బకాయిలు | జాకియా బేగం 11-1-1204-1-63 అఫ్జల్‌సాగర్ మౌజంపుర మల్లేపల్లి 500001 |
| 42 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000609930 | రూ. 7,080.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | ఆటిఫ్ అబ్దుల్ ఖాదిర్ ఇ.నెం 16 7 673 అజంపుర హైదరాబాద్ 500024 |
| 43 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000642748 | రూ. 6,443.42 3 సం॥రాలకు పైగా బకాయిలు | జి ఈస్టర్ రాణి ఫ్లాట్ నెం 9, టైప్ 2, ఫేజ్ 5 సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, వనస్థలిపురం 500070 |
| 44 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000625320 | రూ. 7,080.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | మాధవి లత ఆదిముల్ ఇ.నెం 15-4-67 గౌలిగూడ చమన్ హైదరాబాద్ 5 600012 |
| 45 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000608482 | రూ. 6,811.42 3 సం॥రాలకు పైగా బకాయిలు | మహ్మద్ అబ్దుల్ సలీ ఇ.నం. 9-4-116/14 బాల్‌రెడ్డి నగర్ కాలనీ టోలిచౌకి 500001 |
| 46 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000648846 | రూ. 6,297.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | నస్రీన్ బేగం ఓ ఆర్ డిపార్ట్‌మెంట్ మెటెర్నిటీ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ అల్ అహ్సా అల్ హుఫుఫ్ |
| 47 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000636098 | రూ. 24,143.49 3 సం॥రాలకు పైగా బకాయిలు | సయ్యద్ హైదరుద్దీన్, ఇ.నెం. 22-4-59 ఇన్‌సైడ్ యాకుత్‌పుర, హైదరాబాద్-23 500001 |
| 48 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000650220 | రూ. 7,079.65 3 సం॥రాలకు పైగా బకాయిలు | సయ్యద్ సాదుద్దీన్ వాస్ 17 2 674 మెహ్దిపుర కాలనీ, సైదాబాద్ 500059 |
| 49 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000627280 | రూ. 8,291.47 3 సం॥రాలకు పైగా బకాయిలు | జి. వీరయ్య కేరాఫ్ శ్రీ రామ్‌కో ఫ్రూట్ కమిషన్ ఏజెంట్ జామ్‌బాగ్ 500001 |
| 50 | ఎంజె మార్కెట్ (1076) మొబైల్ నెం. 7382932207 | 123000609854 | రూ. 9,440.00 3 సం॥రాలకు పైగా బకాయిలు | గాజుల జయంతి ఫ్లాట్ నెం 201 స్వామి టవర్స్ బషీర్‌బాగ్-500029 |

తేది: 25.07.2025, ప్రదేశము: హైదరాబాద్

అధీకృత అధికారి, కెనరాబ్యాంక్


## ఆక్సిజన్ పార్కులో
# యోగా నేర్పించిన కార్పోరేటర్





**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని ఆక్సిజన్ పార్కులో ప్రతి ఉదయం ఆరోగ్యం కోసం అనునిత్యం చేసే వాకర్స్ తో కలిసి శుక్రవారం బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి నడక అనంతరం యోగాసనాలు వేస్తూ తనతో పాటు అక్కడ ఉన్న వారందరు యోగాసనాలు అనుకరించేలా ప్రోత్సహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యోగాసనాలు సంపూర్ణ ఆరోగ్యానికి పూర్వీకుల నుండి వస్తున్న ఆరోగ్య పరిరక్షణ కవచమని పేర్కొన్నారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడిన నేటి సమాజంలో ప్రతి వ్యక్తి కనీసం 30 నిమిషాలు అయినా యోగాసనాలు నిర్వహిస్తే ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు.

# ట్రాక్టర్ నుంచి పడి వ్యక్తి మృతి



**మంగపేట, జూలై 25 ( నినాదం ) :** దమ్ము చక్రాల ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ నుండి కింద పడడంతో ధీకొండ శేషు ( 27 ) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలంలోని భిక్షంపేట గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భిక్షంపేట గ్రామానికి చెందిన ధీకొండ శేషు శుక్రవారం ఉదయం భిక్షంపేట గ్రామ శివారులోని రాచకొండ మల్లయ్య అనే రైతు పొలంలో దమ్ము చక్రాల ట్రాక్టర్ తో పొలం దున్నుతున్నాడు. ఈ క్రమంలో ధీకొండ శేషు ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ నుండి కింద పక్కనే ఉన్న కాలువలో పతీవ్ర గాయాలు అయ్యాయి. ట్రాక్టర్ మీద ఉండడం దానికి తోడు కాలువలో నీళ్ళు ఉండడంతో ధీకొండ శేషు ఊపిరి ఆడక సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి సోదరుడు ధీకొండ నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంగపేట పోలీసులు తెలిపారు.

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !




సంపాదకీయం

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు. రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# నిర్మల్ అభివృద్ధికి ఆయిల్ పామ్ ముడి

**పామాయిల్ పరిశ్రమ కేవలం పంట ప్రాసెసింగ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇది నిర్మల్ జిల్లాకు వందలాది ఉపాధి అవకాశాలను కల్పించి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రవాణా రంగం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా, పామాయిల్ వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే సాంకేతికత ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, జిల్లాకు విద్యుత్ అవసరాలను తీర్చవచ్చని రైతులు గుర్తు చేస్తున్నారు. ఇలాంటి కీలకమైన ప్రాజెక్టును నిర్మల్ జిల్లా నుండి దూరం చేస్తే, జిల్లా అభివృద్ధికి తీవ్ర గండి పడుతుందని, అనేక మందికి ఉపాధి లేకుండా పోతుందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**



తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మొత్తం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుని, ఈ సీజన్‌లో 10 లక్షల ఎకరాలు, వచ్చే సీజన్‌లో మరో 10 లక్షల ఎకరాలు సాగు చేయాలని ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 2.34 లక్షల ఎకరాల్లో (మార్చి 2025 నాటికి) పామాయిల్ సాగు చేస్తున్నారు ఉంది. 2024-25 సంవత్సరానికి 1 లక్ష ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా ఉంది. గత పదిహేనేళ్లుగా పామాయిల్ సాగు చేసే రైతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మంలో 17,834 ఎకరాల్లో సాగవగా, ప్రస్తుతం అది 73,938 ఎకరాలకు చేరింది. రాష్ట్రంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో దాదాపు 61,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ పామ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చూస్తోంది. కరీంనగర్ (18 వేల ఎకరాలు), సిద్దిపేట (17,800 ఎకరాలు), కొత్తగూడెం (16,800 ఎకరాలు), పెద్దపల్లి (14,900 ఎకరాలు), భూపాలపల్లి (12,800 ఎకరాలు) వంటి జిల్లాలకు గతంలో నిర్దిష్ట సాగు లక్ష్యాలను ప్రకటించారు. మెదక్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి 2 వేల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయించేలా ప్రణాళిక రూపొందించారు, ఇప్పటికే 1176 ఎకరాల్లో సాగుకు రైతులు ముందుకొచ్చారు. ఈ విస్తరణలో భాగంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 50 వేలకు పైగా ప్రోత్సాహకంగా సబ్సిడీ ఇస్తోంది.

ఇలాంటి పరిస్థితుల్లో, నిర్మల్ జిల్లాకు మంజూరైన పామాయిల్ పరిశ్రమ తరలింపుపై నెలకొన్న వివాదం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలతో ముందుకు వెళుతుంటే, మరోవైపు నిర్మల్ జిల్లాకు దక్కాల్సిన పరిశ్రమను అక్రమంగా తరలించే ప్రయత్నాలు జరగడం అత్యంత దారుణం. ఇది కేవలం రైతుల ప్రయోజనాలకే కాకుండా, స్థానిక అభివృద్ధికి కూడా గొడ్డలిపెట్టు ... ఉంది. నిర్మల్ జిల్లాలోని సోన్ మండల్, పాక్‌పట్ల గ్రామంలో గత ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పామాయిల్ పరిశ్రమకు శంకుస్థాపన కూడా జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పరిశ్రమను మంజూరు చేయడంతో నిర్మల్ జిల్లా రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 8,268 ఎకరాల్లో పామాయిల్ సాగు జరిగింది. ఈ సంవత్సరంలో మరో 2,000 ఎకరాల సాగు కొనసాగుతుందని ఆర్టికల్చర్ అధికారుల రిపోర్ట్ ప్రకారం, మొత్తం పది వేల ఎకరాల పామాయిల్ సాగు పూర్తి కానుంది. నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 4,200 మంది రైతులు పామాయిల్ సాగు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో, నిజామాబాద్ జిల్లాలో కేవలం 4,800 ఎకరాల సాగు మాత్రమే జరిగి ఉన్నా, అక్కడికి పరిశ్రమను తరలించడానికి ప్రయత్నాలు జరుగుతుండటం తీవ్ర అన్యాయమని రైతులు మండిపడుతున్నారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమ పనులు అకస్మాత్తుగా నిలిచిపోవడం, ఇప్పుడు కేవలం తక్కువ విస్తీర్ణంలో పామాయిల్ పండుతున్న నిజామాబాద్ జిల్లాకు పరిశ్రమను తరలించడానికి ఆర్టికల్చర్ అధికారులు తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారని నిర్మల్ రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వరి, చెరుకు సాగు అధికంగా ఉన్న నిజామాబాద్‌లో పామాయిల్‌ను ప్రత్యామ్నాయంగా ప్రోత్సహించాలనుకోవడం సమర్థనీయమే కావచ్చు. కానీ, ఇప్పటికే పామాయిల్ విస్తారంగా పండుతున్న నిర్మల్ వంటి వెనుకబడిన జిల్లాకు దక్కాల్సిన పరిశ్రమను తరలించడం ఏ మాత్రం సబబు కాదు. ఇది కేవలం అధికార మార్పిడితో కూడిన కక్ష సాధింపు చర్యగా, స్థానిక రాజకీయ నాయకుల అలసత్వానికి, స్వార్థ రాజకీయాలకు నిదర్శనంగా రైతులు భావిస్తున్నారు.

స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులపై నిర్మల్ రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. "మాకు మంజూరైన పరిశ్రమను నిజామాబాద్‌కు తరలించడానికి ప్రయత్నిస్తుంటే, మా జిల్లా నాయకులు ఏం చేస్తున్నారు? వారి అలసత్వం, నిష్క్రియాపరత్వం దీనికి నిదర్శనం" అని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో కేసీఆర్ స్వయంగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును కాపాడే బాధ్యత ప్రస్తుత జిల్లా నాయకులపై లేదా? అని రైతులు నిలదీస్తున్నారు. వారి నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, తమ ఆశలను ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని రైతులు బహిరంగంగా హెచ్చరించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. పామాయిల్ పరిశ్రమ కేవలం పంట ప్రాసెసింగ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇది నిర్మల్ జిల్లాకు వందలాది ఉపాధి అవకాశాలను కల్పించి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రవాణా రంగం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా, పామాయిల్ వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే సాంకేతికత ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, జిల్లాకు విద్యుత్ అవసరాలను తీర్చవచ్చని రైతులు గుర్తు చేస్తున్నారు. ఇలాంటి కీలకమైన ప్రాజెక్టును నిర్మల్ జిల్లా నుండి దూరం చేస్తే, జిల్లా అభివృద్ధికి తీవ్ర గండి పడుతుందని, అనేక మందికి ఉపాధి లేకుండా పోతుందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా నుండి ఈ పరిశ్రమను తరలించడం వల్ల 4,500 మంది రైతుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని వారు పేర్కొంటున్నారు. "మాకు మేలు చేసే ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసే రాజకీయ నాయకులకు జిల్లాలో మనుగడ ఉండదు. పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై మా పరిశ్రమ కోసం పోరాడాలి, లేకుంటే రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతాం" అని రైతులు పిలుపునిచ్చారు. నిర్మల్ రైతుల ఆక్రోశం రాజకీయ నాయకులకు ఒక హెచ్చరిక. తక్షణమే స్పందించి, నిర్మల్ పామాయిల్ పరిశ్రమ వివాదానికి ముగింపు పలకడం ద్వారా రైతుల నమ్మకాన్ని తిరిగి పొందాల్సిన బాధ్యత స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులపై ఉంది. లేకపోతే, ఈ వివాదం రాబోయే రోజుల్లో నిర్మల్ జిల్లా రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్టు
సెల్ : 9848559863



# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

## పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి
## అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

**అమరావతి, జూలై25(నినాదం):** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో విలేడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ-హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో



1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు-రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కివిరీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోవిరీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

## దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి



**న్యూఢిల్లీ, జూలై27(నినాదం):** స్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపుణుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# అమరావతి చుట్టూ భూ బాగోతం

## ఏడాది దాటినా సామాన్యుల సమస్యలు పట్టిని ప్రభుత్వం
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు




**విజయవాడ, జూలై25(నినాదం):** ఏడాది పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్రాభివృద్దిని, ప్రజాసమస్యలను పూర్తిగా గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారు చౌకగా కట్టబెట్టాలి, వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్పా మరో పని లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆపార్టీ ఎన్‌టిఆర్‌జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అగ్రనాయకులు విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగడుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల మోత, స్మార్ట్‌విరీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 56 మండలాల 'సిఆర్‌డిఎ రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి తప్పా... ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా కూటమి ప్రభుత్వం వదిలేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పని తీరును పరిశీలిస్తే మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటు-లో లేకుండాపోయారని, ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. స్వదేశీ, విదేశీ బడాకంపెనీలకు విలువైన భూములను ఎలా దోచిపెట్టాలి, పందారం చేయాలనే ఆలోచన తప్పా... అభివృద్ధి వైపు ప్రభుత్వానికి దృష్టి లేకుండా పోయిందని విమర్శించారు. రూ.400 కోట్లు- విలువ చేసే అత్యంత ఖరీ÷న్కై ఐదు ఎకరాల విజయవాడ గవర్నర్‌పేట ఆర్‌టిసి పాత బస్టాండ్‌ను బడాకంపెనీ అయిన లూలూ కంపెనీకి దారాదత్తం చేయడానికి, అలాగే విద్యాధరపురం డిపో, స్పోర్ట్స్ సిటీ- పేరుతో మూడు వేల ఎకరాలు, ఇలా ప్రభుత్వ భూములను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ బడాకంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్దం చేసిందని పేర్కొన్నారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు గ్లోబల్ -టె-ండర్ల ఆహ్వానం ఏమో కానీ... గోతులమయంగా తయారయిన రోడ్లను బాగు చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. మెట్రో ప్రాజెక్టుకు వంద శాతం నిధులు కేంద్రమే భరించేటట్లు ప్రధాని మోడీపై సిఎం చంద్రబాబు వత్తిడి తీసుకురావాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో కట్టలేరు విరీద వంతెన దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే 16 ఏళ్ల నుంచి విజయవాడ గుణదల -ఫ్లైఓవర్ శిలాఫలకానికే పరిమితం అయిందని, ఇదే విధంగా బుడమేరు ముంపు నివారణా చర్యలు ప్రకటనలకే పరిమితం అయిందని, దీని నివారణా చర్యలకు ఏడు వేల కోట్లకు గాను కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా రాలేదన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు దశాబ్దాలు గడుస్తున్నా ఒక్క అంగుళం ముందుకు సాగడం లేదన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తామంటు-న్న అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ అప్పే గతి అయిందని దుయ్యబట్టారు. ఇసుక, బూడిద, గ్రావెల్ ఇలా దేనినీ వదిలిపెట్టకుండా గత వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతిలో పోటీలు పడి దోచుకుంటున్నారని విమర్శించారు. మద్యం షాపులతో పాటు బెల్టుషాపులు గ్రామానికి ఐదారు చొప్పున పుట్టగొడుగుల్లా వెలుస్తూ సమయపాలన లేకుండా యధేచ్ఛగా మద్యం విక్రయాలు ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలతో పాటు- భారాలకు వ్యతిరేకంగా నిర్దిష్ట సమస్యలను తీసుకొని సిపిఎం శ్రేణులు క్షేత్ర స్థాయి ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ స్థానిక సమస్యలు???కర్తవ్యాలపై మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీన స్మార్ట్‌విరీటర్లు పెట్టద్దని, పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని వచ్చే నెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కోరారు. జిల్లాలో ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అవి పరిష్కారమయ్యేంత వరకు దీర్ఘకాలిక పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్దం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, బోయి సత్యబాబు, పి.వి ఆంజనేయులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, ఎం నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# కుప్పంలో 250 కుటుంబాల దత్తత

## పి-4 లోగో ఆవిష్కరణలో సీఎం చంద్రబాబు




**అమరావతి, జూలై25(నినాదం):** కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సవిరీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు- వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు- ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.



# షుగర్ పేషెంట్లు.. ఇవన్నీ తిన్నారంటే.

## మందులకన్నా రెట్టింపు లాభాలు..

డయాబెటిస్ అనేది జీవితకాలం వేధించే ఒక తీవ్రమైన అనారోగ్య సమస్య. ఇది ఎవరికైనా రావొచ్చు. ప్రతీ ఏడాది లక్షల మంది ఈ డయాబెటిస్ బారినపడుతున్నారు. డయాబెటిస్‌నే షుగర్ వ్యాధి, మధుమేహం అని కూడా అంటారు. రక్తంలోని చక్కెరల (గ్లూకోజ్)ను శరీరం ప్రాసెస్ చేయలేనప్పుడు డయాబెటిస్ వస్తుంది. దీనివల్ల గుండెపోటు, పక్షవాతం, చూపు కోల్పోవడం, మూత్రపిండాల వైఫల్యం వంటివి సంభవించే ముప్పు ఉంటుంది. ఈ వ్యాధి వల్ల ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సరైన జీవన శైలి, ఆహార అలవాట్లతో డయాబెటిస్‌ను పూర్తిగా అదుపులో ఉంచుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇప్పుడు చెప్పబోయే పదార్థాలు అన్నీ కలిపి చపాతి చేసుకొని తింటే.. అదే షుగర్ పేషెంట్స్ కి ఔషధంలా పనిచేస్తుందని చెబుతున్నారు.

డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటూ అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే గోధుమ పిండిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వలన, ఇది షుగర్ స్థాయిలను నియంత్రించడంలో సహాయప డుతుంది. అయితే, చపాతీ పిండిలో కాస్త మెంతి పిండిని కూడా యాడ్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మెంతులు షుగర్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. మెంతులలో ఉన్న ఫైబర్, మెగ్నీషియం అనేక ప్రయోజనాలు కలిగి ఉంటుంది. దీంతో పాటుగా ఫ్లాక్స్ సీడ్స్ పొడి కొద్దిగా చపాతి పిండిలో కలుపుకోవాలి. దీన్ని కలపడం వల్ల ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రోటీన్లు.. ఫైబర్ లభిస్తాయి. ఇవి షుగర్ నియంత్రణలో సహాయపరుతాయి. అలాగే, ఆకుకూరలు కూడా చపాతీ పిండిలో వేసుకుని కలుపుకోవాలి. ఆకుకూరల్లో ఉండే ఐరన్, విటమిన్స్.. మినరల్స్ చపాతీని పోషకాహారంగా మార్చుతాయి. ఇవి రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. కొన్ని వెల్లుల్లి రెబ్బలు కూడా యాడ్ చేసుకోవాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడు తుంది. ఇది ఆరోగ్యాన్ని పెంచుతుంది.. డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది. ఇలా చెప్పిన పదార్థాలు అన్నీ కలిపి చపాతీ పిండి తయారు చేసుకుని.. దాంతో చపాతీ చేసుకొని తింటే మంచి ఫలితం ఉంటుంది. ఇవన్నీ చపాతీ పిండిలో కలపడం వల్ల షుగర్ లెవెల్స్ తగ్గించుకోవచ్చు.



# బోడ కాకరతో బోలెడు లాభాలు

## వర్షాకాలం వచ్చిందంటే తినాల్సిందే.. ఎందుకో తెలుసుకోండి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):
అడవుల్లో ప్రకృతి ప్రసాదించిన బోడకాకరతో బోలెడు లాభాలు ఉన్నాయి. ఇవి వర్షాకాలంలోనే దొరుకుతాయి. మొక్కలు గడ్డల రూపంలో భూమి లోపల ఉండి వర్షాకాలం తొలకరి జల్లులకు వేర్ల నుంచి పిలకలు పుట్టి ఏపుగా పెరుగుతాయి. జూన్ చివరి వారం నుంచి ఆగస్టు చివరి వరకు కాస్తూనే ఉంటాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్లలో కనబడుతున్నాయి. ఏడాదికి ఒక్కసారి లభించే బోడ కాకరకాయ కొనేందుకు ఎవరు వెనకాడరు. బోడకాకర రుచికరంగా ఉండటమే కాకుండా అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా లభిస్తుండటంతో చాలామందిని వీటిని కొనుక్కునేందుకు ఎగబడతారు. బోడ కాకరకాయ ఆరోగ్యానికి మంచిదని చాలామంది అంటారు. కానీ అది నిజంగా ఎవరికి, ఎలా మంచిదో చాలా మందికి స్పష్టంగా తెలియదు. ఇప్పుడు ఆ వివరాలను తెలుసుకుందాం...





**జీర్ణవ్యవస్థకు మేలు**
- బోడ కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది.
- అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రక్తపోటును నియంత్రించడంలో సహాయం**
- ఇందులో ఉన్న పోటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాల వల్ల రక్తపోటు స్థిరంగా ఉంచుతుంది.
- ముఖ్యంగా హైబీపీ ఉన్నవారు ఈ కూరగాయను వారానికి 2-3సార్లు తీసుకోవచ్చు.

**రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించగలదు**
- బోడ కాకరకాయలో సహజంగా ఉండే సుగర్ నియంత్రక గుణాలు మధుమేహ వ్యాధిని నియంత్రించడంలో సహాయపడతాయి.

**యాంటీ ఆక్సిడెంట్ గుణాలు**
- ఇందులో ఉండే ఫ్లావనాయిడ్లు, టానిన్లు శరీరంలో విషపదార్థాలను తొలగించడంలో సహకరిస్తాయి.
- కేన్సర్ వంటి వ్యాధులను నిరోధించడంలో ఇది సహకరించగలదు.

**ఇమ్యూనిటీ పెంపు**
- విటమిన్ C, ఐరన్, జింక్ లాంటి పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**చర్మ ఆరోగ్యానికి మేలు**
- చర్మంపై ఉండే ఫంగల్ లేదా బాక్టీరియా ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తుంది.
- ఎలర్జీలు, చర్మ రాషెస్ వంటి సమస్యలకు ఉపశమనం ఇస్తుంది.

**తక్కువ కాలరీలు - అధిక పోషక విలువ**
- బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహార ఎంపిక.
- తక్కువ కొవ్వు , తక్కువ క్యాలరీలతో కూడి ఉండటం వల్ల డైట్ లో చేర్చుకోవచ్చు.

## చాయ్ ప్రియులకు అలర్ట్..

# ఉదయాన్నే టీ తాగితే !

నీరసం లేదా అలసటగా ఉన్నా.. తలనొప్పిగా ఉన్నా.. ఫ్రెండ్స్ నలుగురు కలిసి మాట్లాకుంటున్నా.. ఆఫీస్‌లో ఉన్నా.. బజారుకెళ్లినా.. ఇంకా బంధువుల ఇంటికి మనం వెళ్లినా.. లేదా చుట్టాలే మన ఇంటికొచ్చినా.. టీ (చాయ్) కచ్చితంగా ఉండాల్సిందే.. మనల్ని రిఫ్రెష్ చేసే టీ.. గురించి మనం ఎంత మట్లాడుకున్నా తక్కువే.. ఇలా.. భారతదేశంలో టీ లేకుండా రోజు ప్రారంభం అసంపూర్ణంగా పరిగణించబ డుతుంది. చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు టీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఒకవేళ పరగడుపున టీ తాగితే.. ఏం జరుగుతుంది..? ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుందా? అంటే.. అవునని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఉదయాన్నే టీ తాగే ఈ అలవాటు జీర్ణక్రియ - పేగు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



ఉదయం టీ మీ మానసిక స్థితిని రిఫ్రెష్ చేయవచ్చు.. కానీ ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది నెమ్మదిగా మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు టీని ఇష్టపడితే, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఆనందించడానికి సరైన సమయంలో సరైన మార్గంలో త్రాగడం మంచిది.

**ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ ప్రమాదం ఎందుకు వస్తుంది?**

ఢిల్లీలోని ఎయిమ్స్ లోని గ్యాస్ట్రోలజీ విభాగం డాక్టర్ అనన్య గుప్తా ఖాళీ కడుపుతో టీ తాగితే ఏం జరుగుతుందో వివరించారు. మీరు ఉదయాన్నే మేల్కొన్నప్పుడు, మీ కడుపు ఖాళీగా ఉంటుంది.. ఇది ఒక విధంగా మీరు ఉపవాసం ఉన్నట్లు.. ఈ సమయంలో, కడుపులో ఉండే గ్యాస్ట్రిక్ రసం అంటే ఆమ్లం ఇప్పటికే చురుకుగా ఉంటుంది. మీరు ఈ సమయంలో టీ (ముఖ్యంగా పాల టీ) తాగితే, అది కడుపు ఆమ్ల స్వభావాన్ని మరింత పెంచుతుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తుంది.

ఖాళీ కడుపుతో టీ తాగితే ఆకలి తగ్గుతుంది. టీలో ఉండే కెఫిన్ - టానిన్ కూడా జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. టానిన్ అనేది జీర్ణక్రియను నెమ్మదింపజేసే.. ఆకలిని అణచివేసే సమ్మేళనం. అందువల్ల, ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులోని సహజ పొర దెబ్బతింటుంది.. ఇది తరువాత గ్యాస్ట్రిక్ సమస్యల అవకాశాలను పెంచుతుంది.



**ఈ లక్షణాలు కనిపిస్తే.. టీ మీకు హాని కలిగిస్తుందని అర్థం.. జాగ్రత్తగా ఉండటం ముఖ్యం..**

1. ఉదయం టీ తాగిన తర్వాత కడుపులో భారంగా అనిపించడం
2. గొంతులో ఆమ్లత్వం లేదా మండుతున్న అనుభూతి
3. ఆకలి లేకపోవడం లేదా ఆహారం పట్ల విరక్తి
4. మధ్యాహ్నం వరకు కడుపులో గ్యాస్ - ఉబ్బరం

ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే, మీరు ఉదయం టీ తాగే అలవాటు మీ కడుపుకు మంచిది కాదని అర్థం కావచ్చు.

**ఆమ్లతను ఎలా నివారించాలి?**

1. టీ తాగే ముందు తేలికైనది ఏదైనా తినండి.. ఉదాహరణకు నానబెట్టిన బాదం, అరటిపండు లేదా ఎండిన టోస్ట్ వంటివి.
2. కెఫిన్ తక్కువగా ఉండే హెర్బల్ టీ లేదా గ్రీన్ టీ వంటి ఎంపికలను ఎంచుకోండి.
3. ఉదయం లేవగానే గోరువెచ్చని నీరు లేదా నిమ్మకాయ నీరు తాగడం వల్ల కడుపు ప్రశాంతంగా ఉంటుంది.

మీరు టీ తాగాల్సి వస్తే, అల్పాహారంతో లేదా తర్వాత తాగడం మంచిది.

**నిపుణులు ఏమంటున్నారంటే..?**

ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగే అలవాటు ఎక్కువ కాలం కొనసాగితే.. అది దీర్ఘకాలిక ఆమ్లత్వం, గ్యాస్ట్రిటిస్ వంటి తీవ్రమైన కడుపు సమస్యలను కలిగిస్తుంది.. అని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగ దానికి బదులుగా, మీరు ఈ ప్రత్యామ్నాయాలను ఎంచుకోవచ్చు:**


**కొబ్బరి నీరు లేదా పండ్ల రసం:** కొబ్బరి నీరు లేదా పండ్ల రసం తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి.
**పెరుగు లేదా మజ్జిగ:** పెరుగు లేదా మజ్జిగ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది.
**గ్రీన్ టీ లేదా అల్లం టీ:** గ్రీన్ టీ లేదా అల్లం టీ తాగడం వల్ల శరీరానికి యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు లభిస్తాయి.



# బిలియనీర్ క్లబ్‌లోకి సుందర్ పిచాయ్

నినాదం మార్కెట్

టెక్ దిగ్గజం గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ సీఈఓ, భారత అమెరికన్ సుందర్ పిచాయ్ అరుదైన ఘనతను చేరుకున్నారు. 10 ఏళ్లుగా ఈ సంస్థకు సీఈఓగా కొనసాగుతోన్న ఆయన.. తాజాగా బిలియనీర్స్ క్లబ్‌లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన నికర సంపద 1.1 బిలియన్ డాలర్లు దాటినట్లు బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ వెల్లడించింది.
2023 నుంచి ఆల్ఫాబెట్ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. ఈ రెండేళ్లలోనే సంస్థ మార్కెట్ విలువ మరో ట్రిలియన్ డాలర్లు పెరిగి 2 ట్రిలియన్ డాలర్లు దాటింది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఆల్ఫాబెట్ షేర్లు ఏకంగా 4.1శాతం మేర లాభంతో ట్రేడ్ అయ్యాయి. దీంతో సీఈఓ సుందర్



పిచాయ్ నికర సంపద 1.1 బిలియన్ డాలర్లకు చేరినట్లు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో వెల్లడించింది. ఫోర్బ్స్ బిలియనీర్స్ సూచీలోనే పిచాయ్ నికర సంపద 1.2 బిలియన్ డాలర్లుగా ఉంది.

**ట్రేడ్ డీల్‌తో.. స్కాచ్ విస్కీ, కార్ల ధరలు తగ్గనున్నాయా?**

టెక్ రంగంలో వ్యవస్థాపక సభ్యుడు కాని ఓ సీఈఓ ఇలా బిలియనీర్స్ క్లబ్‌లో చేరడం అత్యంత అరుదని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్, ఎన్విడియా అధిపతి జెన్సెన్ హువాంగ్ వంటి వారు తమతమ కంపెనీలను స్థాపించి వ్యవస్థాపక ఈక్విటీ వాటాలను దక్కించుకున్నారు. దీంతో వారి నికర సంపద భారీగా పెరిగింది. ఆల్ఫాబెట్ బుధవారం త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 96.4 బిలియన్ డాలర్లుగా ఉంది. క్యూ2లో సంస్థ 28.2 బిలియన్ డాలర్ల లాభాలను ఆర్జించింది.
తమిళనాడులోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన సుందర్ పిచాయ్.. 1993లో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో స్కాలర్‌షిప్ సాధించారు. అక్కడ చదువు పూర్తిచేసుకొని 2004లో ఓ సాధారణ ఉద్యోగిగా గూగుల్లోకి (Google) అడుగుపెట్టారు. సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ ఇలాంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ ఆయన ఆలోచనల నుంచి పుట్టుకొచ్చినవే. ఆ కష్టానికి ప్రతిఫలంగా 2015లో ఆయనకు సీఈఓ పదవి దక్కింది. ఈ ఏడాది ఆగస్టుతో సీఈఓగా 10 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో భారత్‌కు ప్రయోజనం

### ఆర్బీఐ గవర్నర్

భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడాన్ని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్వాగతించారు. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థికవ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. అనేక దేశాలు కలిసి పనిచేసే విధానం తగ్గిపోతున్న నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు మేలు చేకూరుస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. బీఎఫ్ఎస్ఐ సమ్మిట్‌లో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. అగ్రరాజ్య ఆర్థికాభివృద్ధికి అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తీసుకుంటున్న చర్యలను సంజయ్ సమర్థించారు. ఆయన తన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. కాగా పావెల్ నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న సమయంలో ఫెడరల్ రిజర్వ్ స్వయంప్రతిపత్తితో పనిచేస్తుండడాన్ని సంజయ్ మల్హోత్రా ప్రశంసించడం గమనార్హం.

**'రంగ'రంగ వైభోగమే**

విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బ్రిటన్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య బంధాలను మరింత పెంచుకునే చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌ల సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య మంత్రులు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం కానుంది. బ్రిటన్‌కు భారత ఎగుమతుల్లో 99% ఉత్పత్తులపై సుంకాల భారం తగ్గనుంది. దుస్తులు సహా చాలా వ్యవసాయరంగ, ఆహారశుద్ధి ఉత్పత్తులకు టారిఫ్‌ను లండన్ పూర్తిగా మినహాయించనుంది. బ్రిటన్(యూకే) నుంచి దిగుమతయ్యే స్కాచ్ విస్కీ, జిన్‌లపై సుంకాన్ని మన దేశం సగానికి తగ్గించనుంది. తాజా ఎఫ్‌టీఏతో ఇరుదేశాల్లోనూ పలు రంగాల్లో వేలకొద్దీ ఉద్యోగావకాశాలు రానున్నాయి.

## భారీ నష్టాల్లో సూచీలు

### 2 రోజుల్లో 1264 పాయింట్లు.. 9 లక్షల కోట్లు!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్‌తోపాటు ఇతర ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా ఎఫ్ఐఐల అమ్మకాలు, భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు ఇందుకు కారణంగా నిలిచాయి. దీంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి.

ఈ రెండు సెషన్లలోనే సెన్సెక్స్ 1264 పాయింట్లు కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9 లక్షల కోట్లు క్షీణించి రూ.451 లక్షల కోట్లకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి.



అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,065.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,184.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,397.69 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 721.08 పాయింట్ల నష్టంతో 81,463.09 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.10 పాయింట్ల నష్టంతో 24,837 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవే..**

భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంలో గత కొన్ని రోజులుగా అదిగో, ఇదిగో అనే మాటలు వినిపిస్తున్నాయే తప్ప చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదు. అగ్రికల్చరల్, డెయిరీ ప్రొడక్టుల విషయంలో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. అదే సమయంలో జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, వియత్నాం వంటి దేశాలతో అమెరికా ఇప్పటికే ట్రేడ్ డీల్స్ కుదుర్చుకుంది. మరోవైపు ఆగస్టు 1 డెడ్‌లైన్ సమీపిస్తుండడంతో మదుపర్ల అప్రమత్తత కారణమని తెలుస్తోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు కొన్నాళ్లుగా మన ఈక్విటీల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జులైలో ఇప్పటి వరకు రూ.28,528 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. గడిచిన నాలుగు రోజుల్లో రూ.11,527 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది. త్రైమాసిక ఫలితాల సీజన్‌లో వెలువడుతున్న కంపెనీల ఫలితాలేవీ పెద్దగా మెప్పించేలా లేకపోవడం మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, జూలై 25(నినాదం) :** ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సానిటేషన్ చేపట్టాలని, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా? లేదా ? అని అక్కడి మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. సి. హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారని డాక్టర్ ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండ వారం రోజుల్లో చర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్లో డయాలసిస్ పేషంట్లకు అవసరమైన నీరు అందించుటకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి మెడికల్ ఆఫీసర్ తీసుకొని వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వైద్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రభుత్వ అంచనాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సీ వైద్యాధికారి దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు పాల్గొన్నారు.

# త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు

## కప్పాటి పాండురంగారెడ్డి



**మహేశ్వరం, జూలై 25 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సమస్త మాజీ చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల జూలై 26 నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి, ఇటీవల తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. 7 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్టుగా తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కు వంట గ్యాస్ సిలిండర్ ప్రజలకి వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదాం

## కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం):** విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానికులకు తెలిపారు. గాజులరామారం డివిజన్ మహదేవ పురం కాలనీలో కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక కాలనీవాసులు, జగదీశ్వర్ రెడ్డి సోదరులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి కనీసం ఒకటి లేదా రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భూమిపై విరివిగా అటవీ సంపద పెరిగితేనే మానవ మనుగడతో పాటు సమస్త ప్రాణికోటి ఆరోగ్యంగా జీవిస్తాయన్నారు. వన సంరక్షణతో విరివిగా వర్షాలు కురిసి రైతులకు కావలసిన పంటలు పండించుటకు పుష్కలంగా నీరు లభించడంతోపాటు, అన్ని ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ఉంటుందని వివరించారు. మహదేవపురం కాలనీలోని ప్రతి కుటుంబ సభ్యులు విధిగా మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తే రాబోయే తరానికి స్వచ్ఛమైన పరిశుభ్రమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పర్యావరణం ఏర్పడుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్,అంజిబాబు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజలు ఒప్పుకుంటే బస్తీల్లో బహుళ అంతస్తులు





## బస్తీల్లో పర్యటించిన మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ మల్కాజిగిరి,ప్రతినిధి,జులై25,(నినాదం):** చాలీ చాలని ఇళ్లలో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి జి ప్లస్ 3 పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు మీరు ఒప్పుకుంటే చాలాని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా తూంకుంట, ఫిర్యాధిగూడ మండలాలోని ప్రాంత ప్రజలకు వివరించారు. శుక్రవారం ఫిర్యాధిగూడ మండలంలోని భగత్ సింగ్ నగర్ లో ఉండే స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు అదనపు కలెక్టరు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న స్థలాలలో ఉంటూ ఇబ్బంది పడే మీకందరికి ప్రభుత్వం పక్కా ఇళ్లు కట్టించి అవసరమైన మౌళిక వసతులతో పాటు విద్యా, వైద్య సదుపాయాలను కూడ కల్పిస్తుందని స్థానిక ప్రజలకు తెలిపారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును, మహిళా సంఘల ద్వారా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను సందర్శించారు. అక్కడే అదనపు కలెక్టరు మొక్కను నాటారు. ఈ పర్యటనలో శామీర్ పేట్ మేడిపల్లి తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, హసీనా, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై కేసు నమోదు



**జిన్నారం జూలై 25 (నినాదం):** బొల్లారం మున్సిపల్ శివారులో గల ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం లోనికి అక్రమంగా ప్రవేశించి, భూమిని ఆక్రమించ డానికి ప్రయత్నిస్తున్న వారిపై కేసు నమోదు బొల్లారం గ్రామ శివారులో గల సర్వే. నెం. 254 లో 4 ఎకరాల 24 గుంటల భూమిని జిల్లా కలెక్టర్ 2017 సంవత్సరం లోనే ఇండోర్ అవుట్ డోర్ మినీ స్టేడియం గురించి కేటాయించడం జరిగింది . ఈ భూమి లోనికి బొల్లారం గ్రామానికి చెందిన రాజ గోపాల్, జీతయ్య, ప్రవీణ్ మరి కొంతమంది కలిసి అక్రమంగా ప్రవేశించి, ప్రభుత్వ అధికారులు పాతిన బోర్డు ను తొలగించి, దాన్ని ధ్వంసం చేసి ఈ భూమిని ఆక్రమించి, ప్రభుత్వ భూమిలో అక్రమంగా కంటైనర్ పెట్టి, బెదిస్తున్నారని సినియర్ అసిస్టెంట్ అభినయ్ కుమార్ యూత్ అండ్ స్పోర్ట్స్ సంగారెడ్డి జిల్లా ఆఫీస్ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



**మహేశ్వరం, జులై 25 (నినాదం):** మృతుని కుటుంబానికి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తోనే భరోసా కల్పిస్తున్నారని సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ కలిసి ఆర్థిక సహాయం అందజేస్తూ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇశ్రాయపల్లి గ్రామంలో పెంటయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మృత్యుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మనోధైర్యం చెప్పి ధైర్యంగా ఉండాలని రూ 5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది తదనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా పర్యటించారు. త్వరలో పూర్తి ఇండ్ల ఇనాగ్రేషన్ చేయనున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ గారు మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ గారు మాజీ జెడ్పిటిసి నరసింహ సర్పంచ్ లలిత జోతయ్య మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ ముజీబ్ ఉర్రహ్మాన్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాజీ వార్డు మెంబర్ జంగయ్య కిషోర్ పాండు కుమార్ శంకరయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

## గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య

**జిన్నారం జూలై 25 (నినాదం):** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. 100 రోజుల ప్రణాళిక వన మహోత్సవం లో భాగంగా శుక్రవారం ఉదయం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని వావిలాల నుండి చౌదరిగూడ రోడ్డు కు, గడ్డపోతారం ఇండస్ట్రియల్ కు వెళ్ళు రోడ్డు మార్గంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య , నరసింహరాజు ఈఈ ఆధ్వర్యంలో 300 మొక్కలతో, సపోర్టింగ్ కర్రలతో ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వెంచర్లలో ఖాళీ స్థలాలు, విద్యాసంస్థలు, ఇంటింటికి మొక్కల పంపిణీ, పట్టణ ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలలో కూడా మొక్కలు నాటు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేసినారు. సెన్సేషనల్ వ్యాధులు ప్రబలుతున్నందున పట్టణంలోని వార్డులలో తిరిగి ఇంటి యజమానులకు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు వ్యాప్తి చెందకుండా రోగాల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనుపమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

## ప్రభుత్వ కళాశాలకు గ్రీన్ బోర్డులు, కుర్చీలు పంపిణీ

## వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్



**మహేశ్వరం, జులై 25 (నినాదం):** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థుల స్ట్రెంతు ను పెంచి, బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశంతోనే అని వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ కు ఈ విషయాన్ని నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్ ద్వారా తెలుసుకున్న తక్షణమే స్పందించి వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ తన వంతుగా రూ,15000వేల రూపాయలతో సొంత నిధులతో ప్రభుత్వ కళాశాలకు కావలసిన గ్రీన్ బోర్డులు 2, కుర్చీలు 10 ప్రభుత్వ కళాశాలకు అందజేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ ను ఘనంగా శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాల రూపురేఖలు మారాయని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చక్కటి భవనాలు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడమే మీ అదృష్టం అని విద్యార్థులకు తెలిపారు. ఇతర వస్తువులు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వ కళాశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వం కళాశాలలో చక్కటి వసతులు కల్పించడంతోపాటు సుశిక్షితులైన అధ్యాపకులచే బోధన చేపట్టడం మూలంగా కార్పొరేట్‌కు ధీటైన ఫలితాలు వస్తున్నాయని ఆశ బావ వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు చెప్పిన సబ్జెక్టులు గాని బోధిస్తున్నప్పుడు విద్యార్థులు చక్కగా చెప్పింది విని మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన చదువుతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉన్నాయి. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రణాళికయుతంగా ఆలోచించి ఆచరించాలన్నారు. ఏకాగ్రతతో చదివితే మరింత ముందుకు వెళ్లగలరని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు సామాగ్రిలు కావాలని తెలుపడంతో వెంటనే తక్షణమే స్పందించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్, అడ్మిషన్ డ్రైవ్ ఇంచార్జ్ లైబ్రేరియన్ జి. షణ్ముఖరెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, కృష్ణ కాంత్, యాదయ్య, విజయ్ కుమార్, సంతోష్ కుమార్, వెంకన్న, పరమేష్, శ్రీనివాస్, గార్గేయ, పద్మ, శ్రీ సాయి రణిషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖల సమన్వయంతోనే కార్పొరేషన్ సర్వతోముఖాభివృద్ధి

## జెఎంసి కమిషనర్ వసంత

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మార్వో సుచరిత



**జవహర్‌నగర్, జులై 25 (నినాదం ):** శాఖల సమన్వయంతోనే జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత, కాప్రా ఎమ్మార్వో సుచరితలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవెన్యూ ఆఫీసులో మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న సిబ్బందికి, కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ వసంత హాజరై మాట్లాడుతూ కార్పొరేషన్ లో పనిచేస్తున్న సిబ్బందికి, కార్పొరేషన్ ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని వారి ఆరోగ్య పరిరక్షనే ధ్యేయమని వారికి మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం డ్వాక్రా సంఘాలు వారు తయారుచేసిన వంటకాలతో ఫుడ్ స్టాల్ ఏర్పాట్లు పరిశీలించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి డ్వాక్రా సంఘాలు కృషి



మరువలేమని వారు స్వయం సమృద్ధి సాధిస్తూ కుటుంబ అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధికి వారి సేవలు అమోఘమన్నారు. డ్వాక్రా సంఘాలవారు తయారుచేసిన హస్తకళ వస్తువులు, చేనేత వస్త్రాలు, స్వయం సంఘాలు తయారుచేసిన నాన్ ఓవెన్ బ్యాగులు, డి కట్ బ్యాగులు, డబల్యు కట్ బ్యాగులు, బాక్స్ టైప్ బ్యాగులను ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కు పోషకాహారాన్ని అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని కాప్రా తహసిల్దార్ సుచరిత మున్సిపల్ కమిషనర్ వసంత కలసి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో హాజరీ శాతం పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా అమలు అయ్యేటట్టు చూడాలని సంబంధిత హెడ్మాస్టర్ కు సూచించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ముఖ్యంగా బియ్యము తదితర దినుసులను పరిశీలించారు. అనంతరము విద్యార్థులతో కలిసి తాసిల్దార్ సుచరిత మున్సిపల్ కమిషనర్ వసంత మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నగేష్ బాబు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది , మెంఫా, డ్వాక్రా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను నియోజక వర్గానికి చెందిన ప్రజలు, పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. అందుకు శంబిపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ మెయిన్ రోడ్ పూర్తిగా పాడవడంతో పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. గత నేలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి పరిస్థితిని వివరించారు. అందుకు స్పందించిన కులను హనుమంతరెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించి శుక్రవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర వంతెన నిర్మాణం కోసం వినతి



**మహేశ్వరం జులై 25 (నినాదం):** అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణానికి మరియు శ్రీశైల ఉత్తర ద్వరమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో రూప్ వే నిర్మాణానికి సహకరించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపి మల్లు రవికు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రవహిస్తున్న కృష్ణా నదిపై వంతెన నిర్మాణానికి మరియు ఉమ మహేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో రూప్ వే నిర్మాణానికి పార్లమెంట్‌లో తమ తరుపున మాట్లాడి నిర్మాణాలకు సహకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి తో కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో కాంగ్రెస్ ఓ బి సి నాయకత్వం భగీదారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ తరపున హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎంపీ మల్లు రవి తో మాట్లాడారు. మద్దిమడుగు సమీపంలో కృష్ణానదిపై వంతెన నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. నల్లమల లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మద్దిమడుగుకు ఏపీ నుంచి భక్తులు ఎక్కువ మంది వస్తారని తెలిపారు. ఈ వంతెన నిర్మాణం ద్వారా ఏపీ నుంచి రాయచూరు, కర్ణాటక ప్రాంతాలకు సుమారు వంద కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. ప్రస్తుతం ఏపీ లోని మాచర్ల నుంచి అచ్చంపేటకు రావాలంటే 379 కిలోమీటర్లు అవుతుందని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణం చేపడితే దాదాపు 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. అలాగే జడ్చర్ల, అచ్చంపేట, మద్దిమడుగు మీదుగా మాచర్ల వరకు రవాణా సౌలభ్యం కలుగుతుందని వివరించారు. ఉమమహేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో రూప్ వే ను నిర్మిస్తే నల్లమల ప్రాంతంలో మరొక టూరిజం స్పాట్ గా ఉమమహేశ్వర దేవస్థానం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేయగా, ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించారని, జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తామని చెప్పారన్నారనీ ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు.

# సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి



**అల్వాల్, జూలై 25 (నినాదం):** మల్కాజ్ గిరి నియోజకవర్గ వివిధ సమస్యల పట్ల జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణ న్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో కలిసి వినతి పత్రాలు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఏ ఓ సి పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి త్వరితగతన చర్యలు తీసుకోవాలని. ఆర్కేపురం ఆర్ఓబి ఫ్లైఓవర్ టెండర్ ప్రాసెస్ త్వరతగతిన పూర్తి చేసి పనులు చేపట్టాలని. హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డు ఎత్తివేయాలని అల్వాల్ జొన్న బండ సర్వే నెంబర్ 22 మరియు 23 భూములు కబ్జా కాకుండా చూడాలని, నూతన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదనీ . సర్వేనెంబర్ 582 మరియు 583 లో ఉన్న భూములను పరిరక్షణ పరిరక్షించాలని, నూతన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదనీ మచ్చ బొల్లారం డివిజన్ గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్, శ్రీనివాసిక, గంగా అవెన్యూ, కీర్తి నగర్, శాన్వీ విలాస్, కాశీపురం, ఎం ఈ ఎస్ కాలనీ,కీర్తి నగర్, ఎం హెచ్ ఆర్ కాలనీ లలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ కు రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్ గా నామకరణం. అల్వాల్ అగ్నిమాపక కేంద్రానికి ఆర్కే నగర్ సబ్ స్టేషన్ కు అనుమతులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, సర్వే నరేష్, వివిధ కాలనీల వాసులు రాజశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, పడాల సుధాకర్, ప్రవీణ్, సంతోష్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో లిటిల్‌ఫ్లవర్ పబ్లిక్‌స్కూల్

## ఇన్వెస్టిచర్ వేడుకల్లో కార్పొరేటర్ రజతపరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై25,(నినాదం):** రామంతపూర్ లోని లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతర్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా కార్పొరేటర్ జ్యోతి ప్రజలన చేసి ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు, సోషల్ సర్వీస్, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు. అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగుతారని భావిస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పాతాల తో పాటు పాఠశాల. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారణకు స్వర్ణామృత చుక్కలు

**శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పిల్లలకు చుక్కల మందు పంపిణీ**

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.. ముక్కా జితేందర్ గుప్తా**



**జమ్మికుంట, జూలై 25 (నినాదం):**జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణామృత కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉదయం నుండి సుమారు 175 మంది పిల్లలకు గుళికలు, చిన్నపిల్లలకు చుక్కల మందు వేంకటేశ్వరా స్వామి దేవాలయం, వేంకటాద్రి నగర్ జమ్మికుంట లో వేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో పిల్లలకు ఎలాంటి రుసుము లేకుండా ఇమ్యూనిటీ పవర్ పెంచే గుళికలు చుక్కల మందును అందించడం జరుగుతుందని ఇది ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకొని మీ పిల్లలకు చుక్కల ముందు వేయించాలని దీనిద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఇది సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వికాస తరంగిణి వారికి మేము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, గుడిపాటి వీరారెడ్డి, శంకర్ రెడ్డి, అంతం రాజిరెడ్డి, శీలం శ్రీనివాస్, పోల్సని సంపత్ రావు, ఎదులాపురం వెంకటేష్, ఎలవేని సమ్మయ్య, పుల్లూరి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్ , మహేందర్ వికాస తరంగిణి సభ్యులు మరియు మహిళా వికాస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ కానుక పది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**జమ్మికుంట, జూలై 25 (నినాదం):** ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సిరిసేడు, బుజునూర్, మల్యాల గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు తీరుతాయాన్నారు . ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సైకిల్ లు తీసుకున్న బాల బాలికలు తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు, ఆరెల్లి శ్రీనివాస్,అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షిరాజ్ అహ్మద్ ఖాన్ , గురుకుంట్ల సాంబయ్య, నల్ల లింగారెడ్డి, మడ్డి శ్రీనివాస్,బొమ్మాడి శ్రీధర్,మురహరి గోపాల్,మట్ట పవన్ రెడ్డి, కంధాల రాజేందర్, మురహరి శంకర్, తాళ్ల పాపిరెడ్డి, ఉప్పు దుర్గయ్య,కొక్కుల దేవేందర్, రేణుకుంట్ల కుమార్, గురుకుంట్ల సంజీవ్, శ్రీరాముల రమేష్, రమక్క, చిప్పతి శ్రీకాంత్, రాధారపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస మొదటి శుక్రవారం

# శ్రీ మహాశక్తి దేవాలయానికి తరలివచ్చిన భక్తులు



**కరీంనగర్, జులై 25(నినాదం):** కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. శ్రావణమాసం మొదటి శుక్రవారం నేపథ్యంలో దేవాలయానికి అశేష సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. సాయంత్రం వేళ సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం కు ఎంతో విశిష్టత ఉండడంతో, శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి చాలా ప్రీతికరమైన రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలోని అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళ భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. దేవాలయంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబం సుఖ సంతోషాలతో, ఐశ్వర్యంతో ఉంటారని శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చే భక్తుల విశ్వాసం. శ్రావణ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం ఉదయం అమ్మవార్లకు అభిషేకం పూజలు, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయి అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## శ్రావణమాసం సందర్భంగా

# ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

**జమ్మికుంట, జులై 25, (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని దేవాలయాలు శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. జమ్మికుంట పట్టణంలోని శివాల యం, రామాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, హనుమాన్ దేవాలయంతో పాటు అన్ని దేవాలయాలలో శ్రావణమాసం ప్రారంభం శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడానికి ఉదయం నుండే దేవాలయాలకు రావడంతో భక్తులతో కిటకిటలాడాయి. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవార్లకు చీరే సారే తో పాటు గాజులు ఓడి బియ్యాన్ని సమర్పించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. శ్రావణమాసం ప్రారంభం కాగానే మొదటి శుక్రవారం రావడంతో లక్ష్మీదేవతకు మహిళలు పెద్ద మొత్తంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాలలో వేద పండితులు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.

## పొన్నం పనితీరుకు నిదర్శనమే

# తెలంగాణ ఆర్టీసీ లాభాల బాట

**మహిళల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం**

**పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



**కరీంనగర్, జులై 25(నినాదం):** రాష్ట్రంలో తెలంగాణ సర్కార్ కొలువు దీరిన తర్వాత రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళల 200 కోట్ల ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు నేతలు హాజరై మహిళా కండక్టర్లను శాలువాలతో సత్కరించడం తో పాటు ప్రయాణికులకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు వచ్చేత ప్రయాణం అందించాలని ఉద్దేశంతో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంబంధిత రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తుందని 660080 కోట్ల రూపాయలతో ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కాలుష్య రహిత ప్రయాణాన్ని అందించే మంచి ఆలోచనతో ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను నడపడం, కరీంనగర్ లో మొదటి విడతగా 75 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించడం జరిగిందని మహిళలను, కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా ప్రైవేటు బస్సులను వారిని యజమానులను చేసి ఆర్థిక చేయూతను అందిస్తుందని, ఇందుకు సహకరించిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి, ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళ కండక్టర్లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, పురం రాజేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి, మడుపు మోహన్, గడ్డం విలాస్ రెడ్డి, యం.రాజేందర్, అహ్మద్ అలీ, సర్దార్ ధన సింగ్, రామిడి రాజిరెడ్డి, వంగల విద్యాసాగర్, రామిడి తిరుపతిరెడ్డి, గుమ్మడి రాజ్ కుమార్, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, ఆకుల నరసయ్య, కట్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, కొలగాని అనిల్, ప్రవీణ్, రాచర్ల పద్మ, గడప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**కరీంనగర్, జులై 25(నినాదం):** ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో, శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్, కరినగర్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీకి అంశంగా భారతదేశం స్వయం సమృద్ధి సాధించడంలో నేను చేయబోయే ఐదు పనులు ను ఎంపిక చేయగా, విద్యార్థులు ఆంగ్ల భాషలో తమ ఆలోచనలు అద్భుతంగా వ్యక్తపరిచారు. మొత్తం 108 మంది విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ఆలోచనా పరిపక్వత, భాషా నైపుణ్యం, దేశభక్తి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపించాయి. సీనియర్ కేటగిరీ లో బొమ్మ సాయి శ్రేష్ఠ, గుంజి వైష్ణవి, గాజుల ఆశ్రిత, జూనియర్ కేటగిరీ లో మోర గ్రీష్మ, మంచికట్ల వెన్నెల చంద సాయి వ్యాస్ మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని, దేశం పట్ల బాధ్యతను పెంపొందిస్తాయి. భవిష్యత్ నాయకులైన

ఈ విద్యార్థులు తమ ఆలోచనల ద్వారా స్వయం సమృద్ధి దిశగా దేశాన్ని నడిపించే శక్తి కలిగి ఉన్నారు. అన్నారు. పోటీ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన టీచర్లకు, ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి పాల్గొన్నారు.

# మహిళా సమస్యలకు శుక్రవారం సభ పరిష్కార వేదిక

**కరీంనగర్, జులై 25(నినాదం):** మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని సీడీపీఓ సబిత అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండల్ వావిలాలపల్లి 3 అంగన్వాడీ కేంద్రం స్కూల్ ప్రాంగణం లో శుక్రవా రం సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ గారు మాట్లాడుతూ మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని. ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు హెల్త్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది సభ ప్రభుత్వం శుక్రవారం సభకు హాజరవుతుందని దీనివల్ల సమస్య అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొం దించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో షుగర్ బోర్డు ఏర్పాటు చేసారు అని మనం తోసుకొనే ఆహారం లో ఉండే షుగర్ వాళ్ళ వచ్చే అనారోగ్య సమస్యల గురుంచి తెలిపారు. డిఎంఎచ్ఓ మాట్లాడుతూ, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన సీడీపీఓ సబిత, డిఎంఎచ్ఓ వెంకటరమణ మెప్మా



శ్రీవాణి స్కూల్ హెడ్ మాస్టర్ కే. జ్యోతి లక్ష్మి,డీసీపీఓ పర్వీన్ వైద్యాధికారి ఇమ్రాన ఖాన్.ఐసీఎస్ సూపెర్వైసర్ రాజమణి ,బీసీ సతీష్,గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్ మరియు ఆశా ఏఎన్ఏమ్స్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు


# ప్రత్యేక లేబర్ "అడ్డా" ఏర్పాటు చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



**జమ్మికుంట, జూలై 25(నినాదం):**తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ వర్కర్స్ సిఐటియు అనుబంధం జమ్మికుంట పట్టణ నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట పట్టణ జనరల్ బాడీ సమావేశం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం రోజున గేరా.రాజకుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జమ్మికుంటలో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకమైన అడ్డా స్థలం కేటాయించాలని. డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని. కార్మికులకు ఉన్న పెండింగ్ క్లెమ్ లు వెంటనే చెల్లించాలని ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో ఏదైతే అయితే కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లుగా ఇక్కడ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట పట్టణ నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ వర్కర్స్ నూతన కమిటీ. అధ్యక్షులు గా మారేపల్లి చందర్.కార్యదర్శి పులికోటి సదానందం ఉపాధ్యక్షులు గా కనకం భాగ్య పూదరి సామి సహాయ కార్యదర్శి మంచాల స్టీఫెన్ రాజ్ కోశాధికారి ఎయిర్టెల్ లక్ష్మి. కుమ్మరి లక్ష్మి ని ఎన్నుకున్నారు. ప్రచార కార్యదర్శి రావుల రాజయ్య బోయిని లక్ష్మి కమిటీ సభ్యులు మల్లేశ్వరి అంకాల లక్ష్మి నరేష్ రాధా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుగుణదేవి చిత్రపటానికి నివాళులు అర్పించిన బండి సంజయ్



**కరీంనగర్, జులై 25(నినాదం):** హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు నివాసానికి వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ఇటీవల మరణించిన ఎమ్మెస్సార్ సతీమణి సుగుణదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేకించి సొంత జిల్లా కరీంనగర్ అభివృద్ధిలో తనదైన ముద్రవేసిన ఎమ్మెస్సార్ కు జీవితాంతం సుగుణదేవి తోడు నీడగా నిలిచారన్న సంజయ్ సుగుణదేవి ఆత్మకు శాంతి చేకూరాలని, ఎమ్మెస్సార్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా:కేంద్ర మంత్రి అన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

**వెల్గటూర్,జూలై25(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మూల మలుపు నుండి పోలీస్ స్టేషన్ కు వెళ్ళే దారిలో జనావాసాల మధ్య 11కేవీ విద్యుత్ వైర్లు చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. మండల కార్యాలయాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి.విద్యుత్ వైర్లు లూస్ అయి చేతికి అందే ఎత్తులో వేలాడుతున్నాయని వాటిని సరి చేయాలని అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా కూడా అధికారులు,సిబ్బంది పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ వైర్ల కిందుగా గడ్డి మోపు ఎత్తుకెళ్లినా కూడా కరెంట్ వైర్లు తాకే పరిస్థితి ఉంది.లూస్ అయిన వైర్లు తెగి పడినా,ఆదమరిచి వైర్ల కిందుగా ట్రాక్టర్ లాంటి వాహనాలు వెళ్ళినా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## వోడితల రాజేశ్వరరావు విగ్రహానికి

# ఘన నివాళులు అర్పించిన బల్మూరి

**ఆ మహానేత అడుగుజాడల్లో నడవాలి: ఎమ్మెల్సీ వెంకట్**



**జమ్మికుంట, జూలై 25 (నినాదం):**దివంగత నేత సింగాపురం ముద్దుబిడ్డ వోడితల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా హుజరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్. ఈ సందర్భంగా బల్మూరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో పుట్టి తన రాజకీయ ప్రస్థానాన్ని ఢిల్లీ వరకు విస్తరించిన మహానేత సింగాపురం రాజేశ్వరరావు అని కొనియాడారు. ఒక గ్రామ సర్పంచిగా తన ప్రస్తానాన్ని మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ ఎంతో మంది ప్రధాన మంత్రులకు రాజకీయ సలహాలు అందిస్తూ వారికి ఆప్తుడిగా ఉన్న మహోన్నతమైన వ్యక్తి వోడితల రాజేశ్వరరావు అని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఇక్కడికి రావడం వారికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు సంపత్ రావు ఎగ్గని శ్రీనివాస్ ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు

# బండి సంజయ్ కానుకగా సైకిల్స్ పంపిణీ

**విద్యార్థుల కండ్లల్లో కనిపించిన ఆనందం**

**జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు**



**జమ్మికుంట, జులై 25 (నినాదం):** కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తన పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడీ గిఫ్ట్ గా 20 వేల సైకిల్స్ పంపిణీ కార్యక్రమం చేశారు. అందులో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారే అని, వారి తల్లిదండ్రులు ఎక్కువగా వ్యవసాయ కూలీలే అని, పిల్లలకు రవాణా సౌకర్యాలు ఉండవని, పిల్లలను స్కూల్లో దింపడానికి కూడా వారికి టైం ఉండదని, దీంతో పిల్లలు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ స్కూల్ వెళ్ళాల్సి వస్తుంది అని బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేపట్టిన ప్రజా సంగ్రామ పాదయాత్రలో గుర్తించి వారికి సైకిళ్ళు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచడానికి ప్రతి సంవత్సరం బండి సంజయ్ వచ్చే నెలలో నర్సరీ నుంచి ఆరవ తరగతి చదివే పిల్లలకు స్కూల్ బ్యాగ్ తో పాటు ఆరు నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ కిట్టూ, స్టీల్ వాటర్ బాటిల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థులు ఆనందంతో తమ బాధను అర్థం చేసుకొని బండి సంజయ్ సైకిల్ ఇవ్వడం వలన రేపటి నుంచి స్కూల్ కి టైం వచ్చి చదువుకొని మంచి మార్కులు సాధించి సంజయ్ పేరు కాపాడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రాసమల్ల కుమార్, బూత్ అధ్యక్షులు ఎనమండ్ల రామస్వామి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, సిలివేరు రాజు, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ లో ఘనంగా


# శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు



**కరీంనగర్, జులై 25(నినాదం):** శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలి పారు. తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు. శ్రావణమాసం ప్రతి ఇంటికి పండుగ వాతావరణం తెస్తుం దని ఈ మాసాన్ని ఉపవాసాలతో పలు పూజ కార్యక్రమాలతో కొనసాగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేయడమే కాకుండా ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

# కోటేశ్వర స్వామి ఆలయం నూతన కార్యవర్గం నియామకం

**వెల్గటూర్,జూలై25(నినాదం):**మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా కిషన్ రావు పేట గ్రామానికి చెందిన పూదరి రమేష్ ను నియమిస్తూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్భంగా కోటేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గానికి ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు.తన నియామకం పై ఆలయ నూతన చైర్మన్ రమేష్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పత్రి శైలేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియ చేశారు. కోటేశ్వర స్వామి ఆలయం డైరెక్టర్ లుగా.. గోనె రాజిరెడ్డి,రాపాక రాయకోటయ్య, గుమ్మల



వెంకటేష్, బుద్దే రవి,దేవి లావణ్య,మెరుగు శ్రీనివాస్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ అభివృద్ధికి మంత్రి సహకారంతో నిరంతరం కృషి చేస్తామని నూతనచైర్మన్ రమేష్, తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జిసిసి అభివృద్ధి

## తెలంగాణా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి



**మహాదేవపూర్ జులై 25,( నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన కో-ఆపరేటివ్ సంస్థ (జిసి సి) అభివృద్ధి చెందిందని తెలంగాణా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు, శుక్రవారం మహాదేవపూర్ గిరిజన సహాకారా సంస్థ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు సిబ్బంది సన్మానించారు. సంస్థ నిర్వహిస్తున్న డి ఆర్ సి గోదాం, గ్యాస్ గోదాం, ఎం ఎల్ ఎస్ గోదాం లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పిట్రోల్ పంపు కు స్థల పరిశీలన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపారాని ఆయన అన్నారు,తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక పాలకుల నిర్లక్షానికి ఆదివాస గిరిజనులు వెనుకబడ్డారని , తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో తిరిగి గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. గిరిజన సంస్థల బలోపేతానికి ఏనుబై కోట్ల రూపాయలతో మంజూరుకోసం ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి అందించినట్లు అనిధులతో కార్పొరేషన్ లో వున్న సమస్యలను తొలగించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు, ఈ ప్రాంతం ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం గిరిజన సహాకరా సంస్థ అభివృద్ధి కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో మహాదేవపూర్ జీసీసీ కి పక్కా భవనం, ప్రహరీ గోడ, పిట్రోల్ పంపు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని గిరిజన అభివృద్దె ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ సమావేశం లో గిరిజన సహకార సంస్థ డైరెక్టర్లు కాల్నేని రాములు, సమ్మన్న, శంకరమ్మ, సంస్థ డివిజనల్ మేనేజర్ వాణి, ఇంచార్జి మేనేజర్ దేవ్ సింగ్,గోదాం ఇంచార్జీలు రాజేశం, సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేదల పోరాటాల యోధుడు కందికొండ



**నర్సంపేట, జులై 25(నినాదం):** కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాట యోదుడు కందికొండ కుమారస్వామి అని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. కందికొండ కుమారస్వామి ప్రధమ వర్ధంతి సందర్భంగా గీసిగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన శుక్రవారం సభ జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి,డివిజన్ కార్యదర్శి మంద రవి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద మహిళలకు, ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలేనన్నారు. అందుకు మార్క్సిజమే దిక్సూచి అని, ఆ దిశలోనే ఓంకార్ చూపిన బాటలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడుగా, మండల కార్యదర్శిగా కందికొండ కుమారస్వామి నిరంతరం పేద ప్రజల కోసంపరితపించేవాడన్నారు. ఆయన కృషితోటే ఓంకార్ నగర్ కాలనీ ఏర్పడిందని, ముక్కుసూటి తనంతో పార్టీ నిర్మాణం కోసం నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడన్నారు. కందికొండ లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు కరుణాకర్, మండల కమిటీ సభ్యులు జెట్టి రాజు,ఓంకార్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు పులి చేరి సుధాకర్, శిరసాలయ్య, రాజమౌళి, పెండ్యాల మల్లయ్య, మహిళా కమిటీ సభ్యులు ఈక యమున, జెట్టి రేణుక, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీ సీసీ రోడ్డుకు భూమి పూజ



**వనపర్తి ప్రతినిధి, జులై 25 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ నగర్ డబుల్ బెడ్రూం కాలనీ ప్రధాన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం భూమి దాత ఎస్ ఎల్ ఎన్ రమేష్, కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఇతర నేతలు భూమి పూజ నిర్వహించారు. వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో సొంత ఆస్తులు కోల్పోయిన వారు, పేదలు ఇక్కడ నివసిస్తున్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇంటర్నల్ సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇటీవల పూర్తి చేయించారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి మూడో బ్లాక్ వరకు పెండింగులో ఉన్న ప్రధాన రోడ్డుకు సీసీ వేసేందుకు భూమి పూజ చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశించడంతో కాంగ్రెస్ నాయకులు వచ్చి భూమి పూజ చేశారు. లింక్ రోడ్డు కొరకు తన సొంత భూమిని ఇచ్చిన ఎస్ ఎల్ ఎన్ రమేష్, రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి, సహకరించిన సతీష్ కుమార్ కు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ఎన్ రమేష్ కు శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మాచారి, విభూది నారా యణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శరవంద, పజి ల్, అస్లాం, రఘు యాదవ్, రంజిత్ కుమార్, ప్రకా ష్, గాంధీ, దివాకర్, శ్రీకాంత్, వెంకటేష్, ఆదర్శ నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సర్దార్ ఖాన్, కన్వీనర్లు గోపాలకృష్ణ, ఎండి. నిరంజన్, ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండి.పెద్ద ఖాజా, మాజీ కౌన్సిలర్ జమ్ములమ్మ, అంజయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కమలాపూర్ జులై 25 (నినాదం):** మండలంలోని శంభునిపల్లి గ్రామంలో గల పలు గృహాలను వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం మండల అభివృద్ధి అధికారి జి బాబు డ్రైడే సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళ, శుక్రవారములలో. తప్పనిసరిగా మండలంలోని అన్ని గృహాలలోని కుటుంబ సభ్యులందరు కలిసి విధిగా డ్రైడే నిర్వహించుకోవలని తెలిపారు.డ్రైడే రోజున గృహ పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత గోళాల లో, పాత ఉపయోగించని కుండలలో మట్టి పెంకు లలో కొబ్బరి చిప్పలలో పాతకూలర్లలో , అదే విధంగా గృహ పరిసరాలలో ఉండే ప్రతి వస్తువు లో పడిన వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ నీరు నిలువ ఉంటే వాటిని పారబోయాలని తెలిపారు. అలా చేయడం వలన దోమలు గుడ్లు పెట్టకుండా ఉండే అవకాశం ఉం టుందని, దోమల నివారణ కోసం తప్పనిసరిగా ఇంటి పరిసరాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా మొదలైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగాప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి వారి వారి గ్రామాల్లో వాడ వాడలా ఫాగింగ్ చేయించాలని, డ్రైనేజీలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో తరచుగా ఆయిల్ బాల్స్ వేయించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అరుణ్, పంచాయతీ కార్యదర్శి సాహితీ రెడ్డి, ఏఎన్ఎంలు లావణ్య, సరస్వతి, ఆశా కార్యకర్తలు, రజిత, కోమల, సం ధ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని రైతులకు

# ఎరువులను అమ్మాలి

### డిండి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థుల వసతిగృహానికై స్థలాన్ని చూడాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జులై 25 (నినాదం):**ఎరువుల కొరత లేకుండా ఏరుల దుకాణం దారులు జిల్లా రైతులకు మాత్రమే ఎరువులను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ ను, ఎరువుల రిజిస్టర్ ,ఈ- పాస్ మిషన్ ను పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్లు ఎప్పుడు మొదలవుతాయని ఇప్పటివరకు ఎంత మేర ఎరువులు అమ్మారని ప్రత్యేకించి శుక్రవారం నాటి అమ్మకాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక షాప్ లో ఉన్న స్టాకును, ఈ-పాస్ మిషన్ ద్వారా వచ్చిన రసీదును ,ఏరుల వివరాలు పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్ల సమయంలో ఎక్కువ ఎరువుల అవసరమవుతాయని అంతేకాక వ్యవసాయ సాగు ముమ్మరం కానుందని అందువల్ల ఎరువుల దుకాణదారులు ముందుగా జిల్లా రైతులకే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్లో ఏర్పాటు చేసిన మిషనరీ తనిఖీ చేశారు. సీట్లు, అడ్మిషన్లు తదితర వివరాలను ప్రిన్సిపల్ రాధాకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ఆయా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఐటిఐలో నిర్వహిస్తున్న బ్యాచ్ ల వివరాలను అని అడిగి తెలుసుకున్నారు. ఏ టి సి లో ప్రవేశం పొందే విద్యార్థులకు హాస్టల్ నిర్మాణానికి గాను బాలురు బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించేందుకు 5 ఎకరాల స్థలాన్ని చూడాలని ఆమె రెవెన్యూ అధికారులను ఆదేశించారు. చుట్టుపక్కల ఉన్న భవనాలు, స్థలాల వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కట్టించడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఆస్కారం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్,వ్యవసాయ శాఖ ఏడి రెహన, ఏటీసీ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష ముగ్గురికి జరిమనా

**కోదాడ,జూలై 25 (నినాదం):**మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, మద్యం సేవించిన మరో ముగ్గురికి రూ.6000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు..

# మేళ్లచెర్వు లో భారీగా నకిలీ మద్యం సీజ్



**హుజూర్ నగర్ జులై 25 ( నినాదం):** హుజుర్నగర్ నియోజకవర్గం మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామంలో పలు ప్రదేశాలలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి భారీగా మద్యం సీజ్ చేసారు. ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెర్వు మండలం రామపురం గ్రామానికి చెందిన నకిలీ మద్యం కేసులో విచారణ లో భాగంగా రామాపురం లో పలు ప్రదేశాలలో దాడులు నిర్వహించడం జరిగిందని ఇందులో రామాపురం, దొండపాడు కు చెందిన పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా రంగిశెట్టి సైదేశ్వర్ రావు అను వ్యక్తి ఇంటి నుండి 6 కాటన్ల నకిలీ మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనది.అతని స్నేహితుడైన ప్రవీణ్ మరియు నరేష్ ల వద్ద నుండి 30 లీటర్ల స్పిరిట్ ను స్వాధీనం చేసుకోవడమైనది. అనంతరం వారిని విచారించి డీలర్ కొట్టే నరసింహారావు అను వ్యక్తి తన బంధువుల పొలం లో పాతి పెట్టారన్న సమాచారం మేరకు అక్కడ తవ్వి తీయగా 50 కాటన్ల మద్యం ను స్వాధీనం చేసుకోవడమైనదని, అతనికి సహకరించిన నాగ సైదేశ్వర్ రావు, వీరభద్రం, గురువయ్య లను అరెస్టు చేసామని ఈ కేసు లో 9 మంది పై కేసు నమోదు చేసి వీరి లో 7 గురి ని రిమాండ్ కు తరలించడమైనది. ఇప్పటి వరకు ఈ నకిలీ మద్యం కేసు లో 3 కేసులలో 16 మంది పై కేసు నమోదు చేయడం జరిగింది వీరిలో 11 మంది ని అరెస్ట్ చేసి జైల్ రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3 కేసుల్లో కలిపి 870 లీటర్ల స్పిరిట్ ను, 100 కాటన్ల ఎంసీ విస్కీ పేరున నకిలీ మద్యంను, హీల్స్, లేబుల్స్, కాప్స్ తో పాటు ట్రాక్టర్ మరియు ట్రాలీ, వెర్నా కార్, స్కూటీ ని స్వాధీనం చేసుకోవడమైందన్నారు. ప్రధాన నిందితుడు తోట శివ శంకర్ కోర్ట్ లో లొంగి పోయడని,ఇతనిని రిమాండ్ కు తరలించడమైనది. ఇతను మెల్లచెర్వు లోని శివ పార్వతి వైన్స్ 2 నందు నౌకర్ నామా గా పని చేస్తున్నందున అట్టి షాప్ ను కూడా సస్పెండ్ చేయడం తో పాటు మూసి వేసి సీల్ చేయడమైందని తెలిపారు. ఇట్టి దాడులలో ఎస్ఐ లు జగన్ మోహన్ రెడ్డి,వెన్నెలతో పాటు డీటీఎఫ్ సీఐ స్టీవెన్సన్ రామకృష్ణ ఎస్ ఐ, సిబ్బంది రుక్మరెడ్డి, ధనుంజయ్, నరేష్ , నాగరాజు, రవి, మధు, నాగయ్య, గోపి రెడ్డి , బాలు, ప్రవీణ్ పాల్గొన్నారు.



# వనమోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాంబాబు



**నేరేడుచర్ల జులై 25 నినాదం**: నేరేడుచర్ల మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రెండవ వార్డు విద్యానగర్ లో మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించి తడి చెత్త,పొడి చెత్త పై అవగాహన, ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేయుట గురించి అవగాహన కల్పించారు.డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఫ్రైడేను డ్రై డేగా పాటించాలని కోరారు. అనంతరం వన మహోత్సవములో భాగంగా ఆరో వార్డులోని తాసిల్దార్ కార్యాలయం బైపాస్ రోడ్ లో మొక్కలు నాటారు.పట్టణములోని నిరుపేద మహిళలను గుర్తించి ఎస్ హెచ్ జి సంఘాలుగా ఏర్పాటుకు మెప్మా ఆర్పి లతో సర్వే చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి,తాసిల్దారు సైదులు, టిపిఎస్ అంజయ్య,కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# బ్యాంక్ మేనేజర్ లకు, గోల్డ్ షాప్ యజమానులకు పలు సూచనలు

## హుజుర్ నగర్ సీఐ చరమందరాజు



**హుజుర్ నగర్ జూలై 25 (నినాదం):** సూర్యాపేట జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు హుజూర్ నగర్ పట్టణంలోని బ్యాంక్ మరియు బంగారు షాపులను సందర్శించి అట్టి బ్యాంక్ మేనేజర్ లకు మరియు బంగారు షాప్ యజమానులకు పలు సూచనలు చేశారు. బ్యాంక్ నందు స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న లాకర్లలను ఎప్పటికపుడు తనికి చేసుకోవాలి ,బ్యాంక్ మరియు బంగారు షాప్ లలో అలారం వచ్చే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి,బ్యాంక్ మరియు గోల్డ్ షాప్ లలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు లోపల పూర్తిగా మరియు బయట వైపు రోడ్డు కూడా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బ్యాంక్ మరియు ప్రతి గోల్డ్ షాపు వారు గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలి,గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని మరియు వారి యొక్క వివరాలు తెలుసుకోవాలి ఒకవేళ అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి అని బ్యాంక్ వారికి మరియు గోల్డ్ షాప్ వారికి పలు సూచనలు చెప్పడం జరిగింది.

# ఉపాధ్యాయుల హాజరు సమయ పాలన ముఖ్యం



**కమలాపూర్ జులై 25 (నినాదం) :** మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సమగ్ర విద్యా సమన్వయ కర్త బి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన పాఠశాల లోని విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులకు వస్తువులను ఉపయోగించి సమర్థవంతంమైన బోధన, పాఠ్యాంశ పుస్తకాలు, పని పుస్తకాలు, వ్రాత పుస్తకాలు,యూనిఫామ్, ఆన్ లైన్ నమోదు, ముఖ గుర్తింపు అమలు, మధ్యాన్న భోజన పథకం నిర్వహణ, బడిబాటకార్యక్రమంలో భాగంగా కొత్తగా చేర్పించు కున్న పిల్లలను ఆన్ లైన్ లో నమోదు, ఉపాధ్యాయుల దినచర్య, విద్యార్థుల దినచర్య ల పుస్తకాల నమోదు, విద్యార్థుల గుర్తింపు కార్డులు,తదితర విషయాలను తు చ తప్ప కుండా ప్రతి పాఠశాలలో అమలు జరిగే విదంగా ఉపాధ్యాయులు చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కె శ్రీదర్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమలాపూర్ సముదాయ ప్రదానోపాధ్యాయులు ఎం శివప్రసాద్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వాణి, మండల ఆర్ పి లు. కె దయాకర్, వి బి చారి, ఎం తేజస్వి, సి ఆర్ పి లు ఎ సుభాష్, ఓ శ్రీనివాస్, పి కరుణ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హర్ జూలై 25 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం శుక్రవారం రుద్రారం గ్రామంలో కొమ్మెర సమ్మయ్య కూతురికి అన్నారం గణపతి భార్య గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరగడంతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట.మధుకర్ పరామర్శించి యోగక్షేమాలు అడగడం జరిగింది వారితోపాటు రుద్రారం మాజీ ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్ , మాజీ వార్డు సభ్యులు కొటం ముత్తిలింగం ,కొమ్మెర లక్ష్మణ్ , మడిపోజు వెంకటాచారి, మందోట రాజబాబు, కొమ్మెర రాజు, కొటం రవి, శ్రీరాముల ప్రశాంత్, దుర్గాప్రసాద్, కొమ్మిడి రాజ్ కుమార్, కొటం చందు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థలో రైతుల సభ్యత్వాలు నమోదు

## వనపర్తి జిల్లా సహకార అధికారి బి.రాణి




**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (నినాదం) :** గోపాల్ పేట మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థలో 40 మంది రైతులు సభ్యత్వాలు నమోదు చేశారని జిల్లా సహకార అధికారి బి.రాణి అన్నారు.రైతు ఉత్పత్తి దారుల సభ్యత్వ నమోదుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి బి.రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల వాటా క్రింద రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం కూడా రూ.15 లక్షలు చెల్లిస్తుందని ఆమె అన్నారు. రైతులు రూ.30 లక్షల రూపాయలతో వ్యాపారం చేసుకోవచ్చన్నారు. ఈ వ్యాపారంలో వచ్చిన లాభాన్ని రైతు వాటాదారులకు డివిడెంట్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రసాద్ రావు, గోపాల్ పేట్ పిఎసిఎస్ సీఈఓ రామ్మోహన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, గోపాల్ పేట్ సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు, డైరెక్టర్లు గోపాల్ యాదవ్, నారాయణరావు, రాములు, కే.రాములు, రైతులు, సింగిల్ విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు సరిపడ యూరియా

# అందుబాటులో ఉంచుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్



**వనపర్తి ప్రతినిధి, జూలై 25 (నినాదం) :** డీలర్లు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు, ఎరువుల డీలర్లందరికీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రతి డీలర్ రైతులకు సరిపడినంత యూరియాను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా సహకార సంఘాలు, అగ్రో రైతు సేవ కేంద్రాలు యూరి యా 20 టన్నుల కంటే ఎక్కువగా ఎప్పుడూ నిల్వ ఉంచుకోవాలని, ఎరువుల స్టాక్ రిపోర్టును డిస్ప్లే చేయాలని పేర్కొన్నారు.అనంతరం మండలాల వారీగా యూరియా తోపాటు ఇతర ఎరువుల నిల్వలను మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, కురుమయ్య, వ్యవసాయ అధికారులు, వనపర్తి నియోజకవర్గంలోని ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపండి

## జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్య



**మహాదేవపూర్ జూలై 25,( నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం బస్సును ఏర్పాటు చేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందుకు కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని కాలేశ్వరం నుండి వచ్చే విద్యార్థులకు బొమ్మపూర్ క్రాస్ రోడ్డు వద్ద బస్సును ఆపేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు , నేటి నుండి పలిమేల మండలంలోని పంకెన, సర్వాయిపేట మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి,సూరారం గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు తెగిన రోడ్లు

## అటవీ గ్రామాల ప్రజల ఇబ్బందులు

**మహాదేవపూర్ జులై 25, (నినాదం):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో రవాణా వ్యవస్థ దెబ్బతింది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని సర్వాయిపేట బూరుగుగూడెం మధ్యలోని నల్ల వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఆర్ అండ్ బి రోడ్డు కోతకు గురై ధ్వంసం అయింది. దీంతో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రవాణా వ్యవస్థ దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో పలిమేల మండల కేంద్రంతో పాటు మహాదేవపూర్ మండల కేంద్రానికి చేరుకోవటానికి వాగు అవతలి వైపున ఉన్న దమ్మూరు, బూరుగు గూడెం, నీలం పల్లి, ముకునూరు అటవీ గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. కోతకు గురైన రోడ్డును ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వారు కోరారు.



## ఓబీసీ సభను జయప్రదం చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ గౌడ్**
**ఓబిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**



**సుల్తానాబాద్, జులై 25 (నినాదం):** అఖిల భారతీయ జాతీయ ఓబీసీ సభను జయ ప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కన్నా రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి చౌరస్తాలో గోవా లో నిర్వహించే మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, గోవా లోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో గోవా యూ నివర్సిటీ వద్ద ఓబీసీ జాతీయ అధ్య క్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్ష తన జరుగు తున్న మహా సభలో బీసీ లకు 42% అసెంబ్లీలో తీర్మా నం చేసి కేంద్రానికి పంపిన తొమ్మిదవ షె డ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చే యాలని డి మాండ్ తో సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ స ర్పంచ్ పడాల అజేయ్ గౌడ్, మండల బీసీ సం ఘం అధ్యక్షులు ఆసరి రాజయ్య, కుందేళ్ళ శ్రీనివా స్, జెట్టి దినేష్, మాదాసు శ్రీ నివాస్, పొట్ల కుమార్, సంకరి సం పత్, పడాల శ్రీనివాస్, సూరంపల్లి సంపత్, కుందేళ్ళ కనకయ్య, జెట్టి మల్లయ్య, ప డాల తిరుపతిలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 25(నినాదం):** అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, మండల తహసిల్దార్ రాజ్ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 2 విడతలలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పని సరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## అంగన్వాడిలో అక్షరాభ్యాసం

**సుల్తానాబాద్, జులై 25 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యా సం కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ ఆరెపల్లి సు నీత ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం ము న్సిపల్ కేంద్రంలోని 12వ అంగన్వాడి సెంటర్ లో ముత్యం మౌనిక వినోద్ ల కుమారుడు నిహాంత్ కు అంగన్వాడి టీచర్ ఆరేపల్లి సునీత ఆధ్వర్యం లో అన్న ప్రసన్న నిర్వహించి అక్షరాలు దిద్దించా రు. ఈ కార్యక్రమంలో చిన్నారులు గర్భిణీలు, బా లింతలు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



**పెద్దపల్లి,జూలై25(నినాదం):** పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా, పోలీసులను చూసి పారిపోతున్న కరీంనగర్ మండలం రేకుర్తి గ్రామానికి చెందిన బండారి శివకుమార్, జంగపల్లి రామ్ చరణ్ అను ఇద్దరు వ్యక్తులను పట్టుకొని తనిఖీ చేశారు. పంచుల సమక్షంలో వారి వద్ద గల బ్యాగులో నుండి సుమారు రూ.5 వేల విలువగల 199.15 గ్రాముల ఎండు గంజాయిని పెద్దపల్లి టౌన్ పోలీసులు సీజ్ చేసినట్లు తెలిపారు.

## కరెన్సీ పై అంబేద్కర్ బొమ్మ కోసం...



**ధర్మారం జూలై 25 (నినాదం) :** మన దేశ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ను ముద్రించాలని గత కొన్ని రోజుల పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా చేస్తున్న కృషికి లో భాగంగా ఈరోజు ఢిల్లీ పార్లమెంటు ముందు ప్రియాంక గాంధీని అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లి స్వామి కలిసిన వారిలో ఉన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్బీఐ ని దాని విధివిధానాలను బ్యాంకింగ్ వ్యవస్థను ఎలా నడపాలని ప్రజలకు ఎలా సేవలు అందించాలని 1935లో సూచించిన వ్యక్తి అంబేద్కర్ కావున ఆయన బొమ్మను మన కరెన్సీ నోట్లపై ముద్రించాలని ప్రియాంక గాంధీని ఈరోజు కలిసి విన్నవించారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించారని బొ ల్లి స్వామి మీడియాకు తెలియజేశాడు.

## అమ్మ పేరుతో మొక్క.. భూమాతకు రక్ష



**మంథని టౌన్ జూలై 25 (నినాదం):** అమ్మ పేరుతో మొక్క.. భూమాత ..ఈ మూడింటి మధ్య సారూప్యత ఉంటుంది అమ్మ కుటుంబం అంతటినీ బాధ్యతగా ఒక గొడుగు కింద సంరక్షిస్తే, పర్యావరణంలోని జీవరాశులన్నింటి మనగడకు మొక్కలు కీలకం పర్యావరణం అంతటినీ ఓపికతో భరించేది భూమాత కావున ఈ మూడింటి మధ్య ఉన్న అనుబంధాన్ని సంరక్షించాలంటే అమ్మ పేరుతో మొక్కలు నాటి భూమాతని సంరక్షించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట బలవీర హనుమాన్ గుడి ఆవరణలో భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు , ప్రజలతో కలిసి అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాలని, సకాలంలో వర్షాలు కురవాలని, స్వచ్ఛమైన ప్రాణవాయువు ప్రాణకోటికి జీవనాధారం కాబట్టి ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి భూమాతని రక్షించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటితేనే ఈ దేశం సస్యశ్యామలం అవుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోగోజు శ్రీనివాస్, సామల అశోక్, బొల్లంపల్లి లక్ష్మణ్, పార్వతి విష్ణు, పిడుగు రమేష్, కొంత సమ్మయ్య తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-జూపల్లి తిరుమలరావు**



**సుల్తానాబాద్, జూలై 25 (నినాదం):** ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా లని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్య క్షుడు జూపల్లి తిరుమలరావు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ యందు సోమవారం లయన్స్ ఐ హాస్పి టల్ రేగుర్తి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వ హించబడునని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కంటి పరీక్షలు ని ర్వహించి లోపాలు ఉన్నవారికి ఆపరేషన్ అవస రం ఉన్నచో ఉచితంగా ఆపరేషన్ చేయించగల మని అన్నారు. పేషంటు వెంట తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు, గ్లాసు, లేటు 2 వందల50 రూపా యలు తీసుకొనిరాగలరని, ఇట్టి అవకాశాన్ని ప్ర జలు వినియోగించుకో వాలని అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు తెలిపారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక 90 రోజుల డ్రైవ్

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సునీత కుంచాల**



**పెద్దపల్లి,జూలై25(నినాదం)** 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సునీత కుంచాల తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జాతీయ మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్ట్ సహకారంతో స్పెషల్ మీడియేషన్ డ్రైవ్ మీడియేషన్ ఫర్ ది నేషన్ క్యాంపెను ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో 90 రోజుల మధ్యవర్తిత్వ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా మరియు తాలూకాలలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న వివాహ వివాదాలు, ప్రమాద బీమాకు సంబంధించిన క్లెయిమ్లులు, గృహహింస, చెక్ బౌన్స్ కేసులు, వాణిజ్య వివాదాలు, సర్వీస్, క్రిమినల్ కాంపౌండ్ కేసులు, వినియోగదారుల కేసులు, ప్రామిసరీ నోటుకు సంబంధించిన కేసులు, భూ సేకరణకు సంబంధించిన కేసులు, పార్టిషన్ కేసులు అంటే విభజనకు సంబంధించినవి, ఎవిక్షన్ కేసులు, ఇతర సివిల్ దావాలు పెండింగ్ లో ఉన్నవి కూడా సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ 90 రోజుల కాలములో మీకు సంబదించిన వివాదాలను స్నేహ పూర్వకంగా పరిష్కరించుకోవాలని, మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బులు కూడా అదా అవుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కే. స్వప్న రాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 25 (నినాదం):** జిల్లాలో అధునాతన సౌకర్యాలతో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని మత్స్యకారుల జిల్లా కార్యదర్శి చందు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో మత్స్యకారులు ఏ దుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టులో 1 కోటి చేప, రొయ్య పిల్లలు వెయ్యాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మత్స్య భవన్ నిర్మించాలని తెలిపారు. మత్స్యకారులు విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ప్రతి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్ప మత్స్యకా రులకు ఒరిగిందేమీ లేదన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత చేప పిల్లల పేరుతో కాంట్రాక్టర్లు అధికారులు జేబులు నింపుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సంకె రవి , ఉమారాణి, మత్స్యకార సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ జిల్లా డివిజన్ కమిటీల ఎన్నిక



**సుల్తానాబాద్, జూలై 25(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల పెద్దపల్లి జిల్లా డివిజన్ కార్య వర్గాన్నిఎన్నుకున్నా రు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీ ఎస్ ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ప్ర కటించారు. జిల్లా అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్, ప్ర ధాన కార్య దర్శిగా గసిగంటి ఆనంద్, వర్కింగ్ ప్రె సిడెంట్ గా భూక్య గ్యాంగ్యా నాయక్, క్యాషియ రగా పి. రవీందర్లతో పాటుడివిజన్ అధ్యక్షులుగా కనుమల్ల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిప ల్లి నరసయ్య, ఉపాధ్యక్షులుగా కాంపల్లి సుధాక ర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేరుపట్ల నర్సింగం, ప్ర ధాన కార్య దర్శిగా ఎం. ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎ న్నికైన కార్యవర్గం మాట్లా డుతూ, ఎస్సీ ఎస్టీ ఉ ద్యోగుల సమస్యల పరిష్కారం తో పాటు ఉద్యో గులకు అన్ని రకాల అండగా నిలుస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభా కాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ సిబ్బందికి రక్షణ కిట్ల పంపిణీ



**అల్వాల్, జూలై 25 (నినాదం న్యూస్):** వెంకటాపురం డివి జన్ కార్పొరే టర్ సబితా అనిల్ కిషో ర్ కార్యాలయంలో ఎంటమాలజిస్ట్ సిబ్బందికి రక్షణ పరికరాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, ,బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ఎన్ శ్రీనివాస్, విజయ్, శేఖర్ ,ప్రభాకర్, రాజు ,మోహన్, ఎంటమాలజిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్ బి ఎస్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

## అవినీతి ఆరోపణలు నిజం కాదు



**ఆసిఫాబాద్, జూలై 25 (నినాదం న్యూస్):** వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలో అవినీతి జరిగినట్లు వస్తున్న ఆరోపణలు నిజం కాదని మాజీ సర్పంచ్ తుకారం అన్నా రు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాల యంలో వాంకిడి జెడ్పిటిసి అజ య్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపం చాయతీ పరిధిలో చేపట్టిన పనులకు మాత్రమే నిధులు డ్రా చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని మాజీ ఎంపీపీ తనయుడు తనపై రాజకీయంగా ఎదుర్కోలేక ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీపీ పదవి కాలంలో తమ కుటుంబ సభ్యుల పేరున నిధులు డ్రా చేసినట్లు రికార్డులు చెబుతున్నాయని తెలిపారు. వాంకిడి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కావల్సుకొని తమపై విడుదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించాడు. దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో గెలిచేందుకు ఎంపీపీ తనయుడు పన్నాగం పన్నుతున్నాడని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. మరోసారి తప్పుడు ప్రచారం చేపడితే సహించేది లేదని స్పష్టం చేశారు. తెలిగాండ్ల జిల్లా అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ తమ వర్గానికి చెందిన తుకారాం రాజకీయంగా ఎదగడం గౌరవ లేక అసత్యపు ప్రచారం చేస్తున్నాడని అన్నారు. ఇకపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలీసుల నేతృత్వంలో కల్వర్టుకు మరమ్మతులు

**-రాకపోకలు ప్రారంభం**



**చెన్నూర్ జూలై 25 (నినాదం న్యూస్)** కోటపల్లి మండలానికి చెందిన నక్కలపల్లి గ్రామ రహదారి పునరుద్ధరించబడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్ట్ పూర్తిగా దెబ్బతిని, గ్రామ ప్రజలు తీవ్రంగా అసౌకర్యానికి లోనయ్యారు ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి భాస్కర్, జైపూర్ ఏసీపి వెంకటేశ్వర్లు సమన్వయంతో తక్షణమే రోడ్డుపై మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ నేతృత్వంలో గ్రామస్థుల సహకారంతో పెద్దగా దెబ్బతిన్న కల్వర్ట్కు మరమ్మతులు పూర్తిచేయబడినాయి. దీంతో నక్కలపల్లి మార్గంలో తిరిగి రాకపోకలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తోట అశోక్, శ్రావణ్ రెడ్డి లు పోలీసు అధికారులను హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో చేసిన ఈ పునరుద్ధరణ తో స్థానికులు పోలీసులకు ప్రశంసలు వర్షం కురిపించారు....

## కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల జులై 25( నినాదం):**-మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేడు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలు, రెండు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, 17 మున్సిపల్ కార్పొరేషన్లలో సుమారు 64 వేల మంది కార్మికులు వివిధ క్యాటగిరీలలో పనిచేస్తున్నారు మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ పే కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉంది కానీ గత ప్రభుత్వం జీవో 60 ప్రకటించినప్పటికీ ఆ జీవలో పేర్కొన్న క్యాటగిరిల వారి వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించడం లేదు దీంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమం బేసిక్ 19000, 22,900, 31,040 లు కేటగిరి వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కావడం లేదు. దీంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కాబట్టి రేపు మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైగా కిరణ్ కుమార్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 25(నినాదం):** బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఎస్సై నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

## మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 25(నినాదం):** మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని, వాటితో జీవితం నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ పేర్కొన్నారు. శుక్రవా రం గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణల పై సెయింట్ మేరీ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. గంజాయి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు తెలియజే శారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. మాదక ద్రవ్య నిర్మూలన, గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బెల్లంపల్లి టూ టౌన్ ఏఎస్ఐ తిరుపతి మరియు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఠాధిపతులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** చందా నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని, దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి వారిని, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వామి వారిని శుక్రవారం ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు కలిశారు. ఈసందర్బంగా పీఠాధిపతుల నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. దేశం, ధర్మం కోసం పని చేయాలనీ పీఠాధిపతులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వందే

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



అల్వాల్, జులై 25 (నినాదం న్యూస్) జిహెచ్ఎంసి పారిశుద్ధ సిబ్బంది ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశల కృషి చేస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం దే అని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అల్వాల్ డివిజన్ లోని డివిజన్ క్యాంప్ కార్యాలయంలో ఎంటామాలజీ. పారిశుద్ధ సిబ్బందికి రక్షణ కీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వాసికి డాక్టరేట్...



**సుల్తానాబాద్,జులై 25(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామా నికి చెందిన వంగల సురేశ్ ఉస్మానియా యూని వర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎఫెక్ట్ ఆ ఫ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ అండ్ కోర్ స్ట్రెంత్ ట్రైనింగ్ ఆఫ్ ఫిజికల్ ఫిజియాలజీ వేరియబుల్స్ ఎమాంగ్ లాంగ్ అండ్ మిడిల్ డిస్టెన్స్ యూనివర్సిటీ లెవెల్ అథ్లెట్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లో పరిశోధన చేసి నందుకు సురేష్ ఉస్మానియా యూని వర్సిటీ నుం చి పీహెచ్డీ పట్టా పొందారు. సురేష్ పీహెచ్డీ పట్టా పొందినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులుసంతోషం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టరేట్లో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**ఆసిఫాబాద్, జూలై 25 (నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ జి ల్లా కేంద్రం లోనీ కలెక్ట రేట్లో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. జిల్లాలో భారీ వర్షం లలో ఎవరైనా వాగులు, వంకలలో చిక్కుకుంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ మరియు కంట్రోల్ రూం 8500844365 నెంబరు కు డైల్ చేసి సంప్రదించగలరు.

## మౌలిక వసతుల కల్పనకు
# సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన



**జిన్నారం జూలై 25 (నినాదం):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటా యిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరులో ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమ స్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖ ల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటా న్చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో కార్మి కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షా కాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన వి ద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూ తన రహదారుల ఏర్పాటుకు సహకారం అందిం చాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పం దించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆద ేశించారు. అతి త్వరలో హెచ్ఎంటిఎస్ అధికా రులకు సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమ కు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇ వ్వడం ద్వారా ఉపాధి అవకా శాలు మెరుగ వుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాద గిరి యా దవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేం దర్, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల మనుగడకు
# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి జులై 25 (నినాదం):** భావితరాల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శుక్రవారం వనమ హోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం గల మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలు ష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందు వల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్క లు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ,పరిస్థితు లకు తగ్గట్టుగా స్పందించాలని,మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందిం చాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలు గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,గత మార్చిలో డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని, బయోటె క్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరు గుతున్నదని తెలిపారు. కనగల్ తిప్పర్తి లలో జూనియర్ కళా శాలలను



ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్లడిం చారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్య ద్ ముసాబ్ అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూమి ఆక్రమించారంటూ గ్రామస్తుల ఆందోళన

**కోదాడ,జూలై 25 (నినాదం):** కోదాడమండల పరిధిలోని గుడి బండలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి గతంలో తన అధి కారాన్ని అడ్డంపెట్టుకోని తమ భూమిని ఆక్రమించారని ఆరోపిస్తు ఆ స్థలంలో నిర్మించిన ఇంటిపైకి మాధవరపు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు శుక్రవారం దాడికి దిగారు. గేట్లను పగలకొట్టి ఇంట్లోకి వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరు వర్గాల వారిని అక్కడి నుండి వెళ్లగొట్టారు. వివరాలలోకి వెళితే గ్రామంలో 452 సర్వే నెంబర్లో 3.7 గుంటల భూమి ఉంది. ఆ భూమిలో 19గుంటల భూమి తమదని నాయి బ్రహ్మ ణులు తమదని చెబుతుండగా కాదు భూమి అంతా మాదేనని చింతాకవితారాధారెడ్డి కుటుంబ సభ్యులు అంటున్నారు. దీనిపై గత నాలుగేళ్లుగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే విషయమై గత ఏడాది జనవరిలో కవితారాధారెడ్డిపై దాడికూడ జరిగింది. అయితే లక్ష్మయ్య కుటుంబ సభ్యులు- 1.9 గుంటల భూమిపై తాజాగా కోర్టు తమకు ఇంజక్షన్ ఆరర్ ఇచ్చిం దంటూ గేటు తాళం పగలకొట్టి ఆక్రమణకు యత్నించారు. హైకోర్టులో కోర్టులో తమకు సే ఆర్థర్ ఉండగా గేటు తాళం పగలకొట్టడం ఎంటని కవితారాధారెడ్డి కుటుంబ సభ్యులు వారితో వాగ్వివాదానికి దిగారు. దీంతో గొడవ పెద్దది అవుతుం డటంతో రూరల్ పోలీసులు అకడికి చేరుకొని ఎలాంటి అవాం చనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందో బస్తుతో ఏర్పాటు చేశారు. ఈ భూ పంచాయతీపై కోరులో పూర్తిగా క్లియరెన్స్ ఆర్డర్స్ వచ్చేంత వరకు.. ఆ ఇంటిలో ఎవరు ఉండ



టానికి వీలు లేదని చెప్పి అక్కడి నుండి పంపించారు. అధికార పార్టీ అండవంచాలతోనే వాడులకు దిగుతున్నారు.

**అధికార పార్టీ నాయకులు అండదండలతోనేలో దాడులకు దిగుతున్నారు : మాజీ ఎంపీపీ... కవితా రెడ్డి**

గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుల అండదండలు, ప్రొద్బలంతోనే తమ ఇంటిపై దాడులు చేస్తున్నారని మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి ఆరోపించారు. గొడవ అనం తరం విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లా డా రు. 1971 నుండి ఆ భూమిపై తమ కుటుంబ సభ్యులమే హక్కుదారులుగా ఉన్నామని తెలిపారు. కోర్టు స్టే ఆర్డర్ ఉన్న ఇంటిపైకి దౌర్జన్యంగా ఎలా వెళతారని ఆమె ప్రశ్నించారు. ధరణి భూ ప్రక్షాళన సమయంలో వారికి వచ్చిన 1బితో భూమి తమదని అంటున్నారని అన్నారు. ఆ తర్వాత రెవిన్యూ అధికా రులు సర్వే చేసి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు భూమి లేదని నివేదిక కూడ ఇచ్చారని పేర్కొన్నారు.

# కేలో ఇండియా సైక్లింగ్ పోటీలకు 16 మంది ఎంపిక

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నెరేడ్ మెట్ నుండి 46 మందికి శిక్షణ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై 25, (నినాదం):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో డిస్టిక్ కే లో ఇండియా సైకిలింగ్ సెంటర్ ఫిబ్రవరి 2024 లో సమతా నగర్ నేరేడ్ మెట్ లో ప్రారంభించారు. ఈ డిస్టిక్ కే లో ఇండియా సైకిల్ సెంటర్ లో 46 మంది క్రీడాకారులు సైకిల్ క్రీడల్లో ట్రైనింగ్ అయితున్నారు. 16 మంది క్రీడాకారులు డిస్టిక్, స్టేట్ అండ్ నేషనల్ గేమ్స్ లో పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రౌన్స్ మెడల్స్ సాధించారు. శుక్రవారం ఉదయం రాధిక గుప్త ఐఏఎస్ క్రీడాకారులకు సైక్లింగ్ ట్రాక్ సూట్స్, సైకలింగ్ జెస్సీ సైకిల్ షూస్ ఇవ్వడం జరిగింది, అలాగే జిల్లా యువజన క్రీడల అధి కారి, సైక్లింగ్ కోచ్ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరగాలి

### మునగాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**కోదాడ,జూలై 25(నినాదం):**ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పి హెచ్సిని సందర్శించి ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుండి వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.టి హబ్, ఫార్మసి స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు. ఎయన్ఎం, ఆశ కార్యకర్తలతో సీజ నల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు.దవనమహోత్సవం లో భా గంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారా య ణ, జడ్పీ డిప్యూటీ సిఈఓ శిరీష, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపి డిఓ రమేష్ దీన్ దయాల్, మెడికల్ అధికారి రవీందర్, ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొగత జలకళ



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలపా తాలు జలకళను సంత రించుకున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని తెలంగాణ నయాగార బొగత జలపాతంలోకి రెండు రోజులుగా పెద్దఎత్తున వరదనీరు చేరి ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్నది. జలపాతం పాల సంద్రంలా జాలువారుతున్నది. భారీగా వరద వస్తుండటంతో బొగత జలపాతం సందర్శన నిలిపివేస్తున్నట్టు అటవీ శాఖ అధికారులు ప్రకటించారు.

**అజ్మీరా డాకు నాయక్ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**



# సైయారా సంచలనం

### వరల్డ్ వైడ్‌గా రూ.256 కోట్లు

బాలీవుడ్‌తో పాటు ప్రస్తుతం ఇండియా అంతటా వినిపిస్తున్న పేరు సైయారా చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం సంచలనాలు సృష్టిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం ఇండియా వైడ్‌గా రూ.200 కోట్లకు పైగా వసూళ్లను సాధించగా తాజా గా వరల్డ్ వైడ్‌గా రూ.256 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రనిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఒక్క ఇండియాలోనే రూ.212 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం గ్లోబల్ వైడ్‌గా రూ.43 కోట్ల వ సూళ్లను రాబట్టింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సై యారా' టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోం ది. ఈ చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు.

## విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబో తుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచు కున్నా డు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# వార్ -2 ట్రైలర్ విడుదల

### అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్

NINADAM CINEMA



జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్లు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమా నంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందు లో ఇద్దరి నీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్‌ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ- పడుతోంది.



# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించు కున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్‌ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రంతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.

# నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా

### నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి



నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుం టున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగా వడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సిని మాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అను కున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజ లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్ప డం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసు కువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుం ది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెం తో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడి గితే.. 'ఉబ ర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పి నట్లు తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741